RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 58 శుక్రవారం, మార్చి 29, 2024 పేజీలు : 4

## పూర్ణియా సీటు వదులుకునే ప్రసక్తే లేదు : పప్పుయాదవ్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీహార్‌లో ఇండియా కూటమి సీట్ల లెక్క ఒక కొలిక్కి రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేసిన పప్పు యాదవ్ పూర్ణియా సీటును ఆశిస్తున్నారు. అయితే ఈసీటున కూటమి భాగస్వామ్య పార్టీ ఆర్జేడీ బీమా భారతికి కేటాయించింది. ఈ నేపథ్యంలో పప్పుయాదవ్ వివాదాన్ని లేవనెత్తారు.

# బండి సంజయ్‌పై కేసు నమోదు



**హైదరాబాద్ మార్చి, 28:** బిజెపి నేత బండి సంజయ్‌తో పాటు మరి కొందరిపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. సిఐ గోవింద రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం బుధవారం చెంగిచెర్లలో రెండు వర్గాల మధ్య తగాదాలో ఓ వర్గం బాధితులను పరామర్శించడానికి పెద్ద ఎత్తున చెంగిచర్ల చేరుకున్న బిజెపి నేత బండి సంజయ్, బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.
ఈ సందర్భంగా పోలీసులకు, బిజెపి నాయకుల మధ్య తోపులాట జరుగగా ఇద్దరు పోలీస్ సిబ్బందికి గాయాలయ్యాయి. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా, ఇద్దరు పోలీస్ సిబ్బందికి గాయలవడానికి కారణమయ్యారని, విధి నిర్వహణలో ఉన్న నాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి, ఓ మహిళా కానిస్టేబుల్ తమకు గాయాలు అవ్వడానికి కారణమయ్యారని బండి సంజయ్, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డితో పాటు పలువురు బిజెపి నేతలపై పిర్యాదు చేయడంతో సెక్షన్ 332, 253, 354, 149 ల కింద పలువురిపై కేసు నమోదు చేశామని సిఐ వెల్లడించారు.

# కాంగ్రెస్ అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు

న్యూఢిల్లీ: పన్ను అధికారులు నాలుగేళ్ల కాలానికి ట్యాక్స్ రీ-అసెస్మెంట్ చర్యలు చేపట్టడాన్ని సవాలు చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు గురువారం తిరస్కరించింది. న్యాయమూర్తులు యశ్వంత్ వర్మ, పురుషేంద్ర కుమార్ కౌరవ్ లతో కూడిన ధర్మాసనం కాంగ్రెస్ వినతులను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. మరో సంవత్సరం రీ-అసెస్మెంట్ విషయంలో జోక్యం చేసుకోబోమని ఇదివరలో తీసుకున్న నిర్ణయం మేరకు పిటిషన్ ను పరిశీలించబోమని పేర్కొంది. ప్రస్తుత అంశం 2017 నుంచి 2021 సంవత్సరాలకు సంబంధించింది. కాంగ్రెస్ తన ఇదివరకటి



పిటిషన్ లో అసెస్మెంట్ సంవత్సరాలు 2014-15 నుంచి 2016-17కు సంబంధించిన ప్రొసీడింగ్ లను సవాలుచేసింది.

# శివసేనలో చేరిన నటుడు గోవింద



**ముంబై మార్చి, 28:** ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవింద గురువారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో శివసేనలో చేరారు. 2004లో ముంబై నార్త్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గోవింద బిజెపి అగ్రనేత రాం నాయక్‌పై విజయం సాధించారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ తరఫున ప్రచారం చేసిన గోవింద్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత పక్షం రోజులలో పలుమార్లు షిండేను కలుసుకున్న 60 ఏళ్ల గోవింద చివరకు శివసేనలో చేరారు. తనకు ఏ బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేస్తానని గోవింద తెలిపారు. 14వ లోక్‌సభలో సభ్యుడినైన తాను 14 ఏళ్ల తర్వాత మళ్లీ రాజకీయాలలోకి వస్తున్నానని గోవింద తెలిపారు.

## ఫోన్‌ట్యాపింగ్‌పై కెటిఆర్ మాట్లాడటం హాస్యాస్పదం: లక్ష్మణ్

**హైదరాబాద్ మార్చి, 28 :** ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని బిజెపి ఎంపి లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్‌ట్యాంపిగ్‌కు మూలకారకులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అని ఆరోపణలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్ విషయంలో పాత్రదారులు కాదని, సూత్రదారులు బయటకు తీసుకరా వాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కెసిఆర్ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. తెలంగాణ సంపద దోచు కున్నవారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుం టున్నారని, ఒకటో, రెండో ఫోన్‌ట్యాపిం గ్‌లు జరిగితే జరగవచ్చని కెటిఆర్ అంటు న్నారని, ఫోన్‌ట్యాపింగ్‌పై కెటిఆర్ మాట్లా డటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియం తృత్వాన్ని నమ్ముకున్న వాడు నీడను కూడా నమ్మడని, కెసిఆర్ కూడా ఎవరినీ నమ్మలేదని, అందుకే కెసిఆర్ రాజకీయ, మీడియా ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లోకి మాజీ మేయర్ సుజాత

*నిజామాబాద్: నిజామాబాద్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం (శుక్రవారం) కాంగ్రెస్ పార్టీలో*



*చేరనున్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, 20 మంది బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత నిజామాబాదులో బీఆర్ఎస్ ఖాళీ అయింది. మాజీ ఎమ్మెల్యే గణేష్ బీగల ముఖ్య అనుచరులు, ప్రధాన క్యాడర్ కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.*

# ఎక్కడుంది వికాసం?




**న్యూఢిల్లీ మార్చి, 28 :** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా గురువారం నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల దుస్థితి వంటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మేరే వికాస్ కా దో హిసాబ్(నా అభివృద్ధిపై సమాధానమివ్వండి) ప్రచారాన్ని పురస్కరించుకుని ఆమె కేంద్రంలోని మోడీ సర్కార్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.. కార్పొరేట్లకు చెందిన రూ. 6 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, కాని అప్పులు తీర్చలేక రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రైతుల ఆదాయం ఎప్పుడు రెట్టింపు అవుతుందని, రైతులకు కనీస మద్దతు ధర ఎప్పుడు లభిస్తుందని ఆమె మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వ పదవులలో, వనరులలో దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, మైనారిటీలు, పేద అగ్రవర్ణాలు ఎందుకు భాగస్వామ్యం కావడం లేదని ఆమె ప్రశ్నించారు.

# ఓటేసిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి, 28 :** తెలంగాణ శాసన మండలి ఉపఎన్నికలో మహబూబ్ నగర్ శాసన మండలి స్థానానికి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వరకు దాదాపు 60 శాతం మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సీటుకు బిఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి ఎం.జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్ పోటీపడుతున్నారు. పదవీరీత్యా కొడంగల్ ఎంఎల్‌ఏగా ముఖ్యమంత్రి ఎం. రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఆయన స్వంత నియోజకవర్గం కూడా. మహబూబ్ నగర్ జిల్లాలోని 10 పోలింగ్ స్టేషన్లలో స్థానిక సంస్థల ప్రాతినిధ్య ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం 1439 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో మున్సిపల్ కౌన్సలర్లు, ఎంపిటిసీలు, జెడ్పిటిసీలు, పదవీరీత్యా సభ్యులు ఓటేయడానికి అర్హులు. ఎంఎల్సి కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక చోటుచేసుకుంది. ఆయన ఇదివరలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 2న జరుగనున్నది.

## దొంగ ఓట్లను ప్రేరేపించేలా...

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..!!

హైదరాబాద్ : ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించాలని ప్రజలకు చెప్పకనే చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేవంత్ మాటల్లోనే.. హైదరాబాద్‌లో ఉన్నాడా..? తాండూరులో ఉన్నాడా..? అని చెప్పి ప్రతి ఓటు లెక్కకట్టి చూసుకోవాలి. వాళ్లకు సమాచారం పంపాలి. ఎందుకంటే ఇత రాష్ట్రాల్లో వేర్వేరు తేదీల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి. మనకు మే 13న ఎన్నికలు ఉంటే.. మహారాష్ట్రన ఇంకో తారీఖు నాడు ఎన్నికలు ఉన్నాయి. కర్ణాటకలో ఏప్రిల్ 6న ఎన్నికలు ఉన్నాయి. మన చుట్టాలు కానీ, మనోడు కానీ కర్ణాటకలో ఉంటే అక్కడ ఎన్నికలు చూసుకోని, మళ్లా ఇక్కడ ఎన్నికలకు రావొచ్చు. మీరు అన్ని రకాలుగా ఓట్లను చేజారనివ్వకుండా కాపాడుకోవాలని ప్రజలకు రేవంత్ సూచించారు.



# ఎంఎల్ఏ రాజా సింగ్ హౌస్ అరెస్టు



హైదరాబాద్: చెంగిచెర్ల అల్లర్లలో గాయపడిన బాధితులను పరామర్శించేందుకు వెళ్తన్న గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇటీవల అల్లర్లు చోటు చేసుకున్న చెంగిచెర్లకు గురువారం సాయంత్రం వెళ్తానని ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రాజాసింగ్‌ను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా పోలీసులు నిర్బంధించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని, ఇది మంచిది కాదని తెలిపారు. బాధితులపై ఎలా కేసులు పెడతారని ప్రశ్నించారు. హిందువులపై దాడి చేస్తే ఊరుకోమని అన్నారు.

# కేజ్రీవాల్‌కు భారీ ఊరట

**న్యూఢిల్లీ మార్చి, 28 :** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టు అయిన కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్)ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ విషయంలో న్యాయపరమైన జోక్యానికి ఆస్కారం లేదని తాము భావిస్తున్నట్లు తాత్కాలిక చీఫ్ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. పిల్‌లో కోరినట్లు తాము ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేమని ధర్మాసనం తెలిపింది. ఈ పిల్‌లోని న్యాయాన్యాయాల గురించి తాము వ్యాఖ్యానించదలచలేదని పేర్కొంటూ సుర్జీత్ సింగ్ యాదవ్ దాఖలు చేసిన పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగడానికి అనర్హులు అని తెలియచేసే నిబంధనలు ఏవైనా చూపవలసిందిగా పిటిషనర్‌ని ధర్మాసనం కోరింది. రాజ్యాంగపరమైన వైఫల్యం ఏదైనా జరిగితే రాష్ట్రపతి లేదా గవర్నర్ చర్యలు తీసుకుంటారని, కొంత సమయం పట్టవచ్చు కాని వారే దీనిపై నిర్ణయం తీసుకోగలరని తాము భావిస్తున్నామని ధర్మాసనం తెలిపింది.



## సంపాదకీయం

# కరువు, జలగోస ఇంకెంతకాలం.....?

మానవజాతి చరిత్రలో కరువుకాటకాలు యుద్ధాలను మించి మానవ హననానికి కారణమయ్యాయి. పాలకులు చాలా సింపుల్‌గా కారణాలను ప్రకృతిమీదా, ఇరుగుపోరుగు మీదా నెట్టి అసలు కారణాలను, తమ వైఫల్యాలను మరుగుపరుస్తారు. ఈ రెండు సందర్భాలలో శ్రామిక జనాలు పెద్ద సంఖ్యలో బలవుతారు. పాలకులు బాధపడరు. పైగా యుద్ధసాంకేతికత మీద, తిరుగుబాట్ల అణిచివేత మీద ఆ పరికరాల పరికల్పన మీద, ఉపయోగ నైపుణ్యం మీద ఎంత శ్రద్ధ పెడతారో అందులో కాసింత కూడా కరువుకాటకాల నివారణ ప్రణాళికా రచన మీద, అమలు మీద, మూల కారణాల విశ్లేషణ మీద అస్సలు శ్రద్ధ వహించరు. సమాజానికి ఇది కూడా చరిత్ర అనుభవమే. అనుభవిస్తున్న విషాదమే. 2009 తరువాత ఎక్కువ సంవత్సరా లలో సగటుకన్నా ఎక్కువ వర్షపాతమే నమోదవుతూ వచ్చింది. కురిసిన వానను తమ ఘనతగా పాలకులు తమ తమ ఖాతాలలో జమ చేసుకోవటం కూడా మనం చూస్తూ వచ్చాం. విపరీతంగా కురిసి, అస్సలు కురవక వానలు కూడా సమాజానికి అనేక పాఠాలు నేర్పాయి. గత సమాజాలు ఆ పాఠాలు తీసుకుని స్థానికంగా తాము చేసుకోగల పనులన్నీ చేసుకున్నాయి. కాలాన్ని అర్థం చేసుకుంటూ ప్రజలు ఎక్కడికక్కడా సంపద మీదా, రోజుల మీద, రాజ్యాల మీద, సామ్రాజ్యవాదం మీద, దోపిడీ మీదా పోరాడుతూ వచ్చారు. ప్రత్యక్ష వలసపాలన తొలగి, స్వతంత్రం పేరిట ప్రభుత్వాలు బలపడిన తరువాత అస్వతంత్రులవుతున్న ప్రజల మీద కరువు కాటకాలు ప్రణాళికాబద్ధంగా దాడి చేస్తున్నాయి. గుర్తించవలసిన సిసలైన పాఠం ఏమిటంటే కరువు కాటకాలు తీవ్రమైన దోపిడీ ఫలితాలు. పీడిత ప్రజల జీవితాలకు చుట్టి చక్రీయ విషవలయాలు. పాలనా వైఫల్య ఫలాలు. గత కొద్ది రోజులుగా తెలంగాణ కరువు, జలగోస చర్చనీయాంశం అవుతున్నాయి. దీనిని అర్థం చేసుకోవటానికి కొన్ని ప్రశ్నలు వేసుకుందాం. స్థూలంగా చూస్తే ఉత్తర తెలంగాణలో వర్షపాతం ఎక్కువ. దక్షిణ తెలంగాణలో తక్కువ. తెలంగాణ సగటు వర్షపాతం 860 మి.మీ. అయితే ఆదిలాబాదు జిల్లాలో ఏటా వెయ్యి మి.మీ. పైబడి వర్షం కురుస్తుంది. తెలంగాణలో అతి తక్కువ వర్షపాతం 550 మి.మీ. దాకా మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తుంది. కరువులకి వానలే ప్రధాన కారణం అయితే ఆదిలాబాద్ జిల్లాలో కరువులు ఎందుకు? నిరుటి వానలు బాగానే కురిశాయి. ఈ ఏడాది తగ్గాయి. వెంటనే నీటి ఎద్దడి ఎందుకు? ఇంతగా భూగర్భజలాలు ఎందుకు తగ్గాయి? భూమి నిర్జల భూమిగా ఎడారిగా ఎందుకు మారిపోతున్నది? వానలు కురవకపోతే వ్యవసాయరంగం కనీసంగా కూడా పనులు కల్పించలేకపోతుంది. వర్షాభావకాలం కాటువేయబోతున్నదనే వాతావరణ హెచ్చరికలు వినపడగానే రెక్కల కష్టపు రేటు తగ్గు తుంది. అన్ని జీవితావసరాల ధరలు పెరిగిపోతాయి. ఎందుకు పారిశ్రామిక రంగం అరకొర జీతాలు విదుల్చుతూ అధునాతన యంత్రాల కోరలతో అసంఘటిత చిరుద్యోగుల, నవయువ్వన నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుంది. నిరుడు పండిన పంటలకు, నిన్నటి పారిశ్రామిక ఉత్పత్తులకు మాఫియాలు నిలువచేసుకున్న ధాన్యాలకు, సరుకులకు ఒక్కసారిగా ధరలు పెరిగిపోతాయి. ఇది పాలకులకు ప్రభుత్వాలకు తెలుసు. అయినా పట్టించుకోరు. ఇంకోవైపు కన్నీళ్ళతో ప్రజలు తమ స్థిరచరాస్తులను చవకగా కలవారికి కోల్పోతూ ఉరితాళ్ళను ముద్దాడుతుంటారు. పురుగుమందే పెరుగన్నమై జీవితాలు చాలిస్తుంటారు. ఈ కరువులు వీటి వల్ల ఉత్పన్నమై వ్యవస్థీకృతమై కొనసాగుతున్న వలసలు, ఆత్మహత్యలు, ఈ వైపరీత్యం మహబూబ్‌నగర్ గుండెల మీద పరుచుకున్న భీతావహమైన బీభత్సమైన అనుభవం. ప్రభుత్వంలో తలలు పండిన బ్యూరాక్రాటులుంటారు. సమాజంలో ప్రభుత్వాలకి అందివచ్చిన మేధావులుంటారు. వీరు అసలు కారణాలు చర్చకు రానీయకుండా తమ మేధో సామర్థ్యం చూపుతూ కార్పొరేట్ల సేవలో తలమునకలవుతారు. వీళ్ళకు తోడు దేవాలయాలు, మత, ధార్మిక సంస్థలు, పీఠాలు, పీఠాధిపతులు పూజారులు కర్మసిద్ధాంత వ్యాప్తిలో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తారు. ఇంతలో పాలకులు మౌలిక సమస్యలను తాకని సరికొత్త హామీలతో అధికారానికి సమాయత్తమవుతారు. తెలంగాణలో జరుగుతున్న జలగోస చర్చలోంచి ఈ సమస్యను పరిశీలిద్దాం. తెలంగాణ భూస్వరూపం, స్వభావం, పర్యావరణం, నీటి లభ్యత తీరుతెన్నులు, నీటి నిర్వహణ విధానాలు, ప్రజల ప్రధాన జీవనాధార రంగాలు పాలకులకు తెలుసునా? తెలిసినా పట్టని తనం ఎందుకు? వర్షపు నీరు ఎక్కడికక్కడా కాపాడుకోవటం, ఎత్తిపోసుకోవటం తప్ప తెలంగాణకు మరో మార్గం లేదు. వర్షపునీరు కాపాడటానికి, నదులలో పారే నీరు ఎత్తిపోసి అందుబాటులో ఉంచటానికి అవసరమైన ప్రజలు మెచ్చుకోగల ప్రణాళికే పాలకుల దగ్గర, ప్రభుత్వాల దగ్గర లేదు. ప్రజలు అప్పులపాలవుతూ బోర్లు వేసుకుని భూగర్భజలమే ఎత్తిపోసు కుంటున్నారు. నిరుడు పండిన పంటలకు, నిన్నటి పారిశ్రామిక ఉత్పత్తులకు మాఫియాలు నిలువచేసుకున్న ధాన్యాలకు, సరుకులకు ఒక్కసారిగా ధరలు పెరిగిపోతాయి. అయినా పట్టించుకోరు. ఇంకోవైపు కన్నీళ్ళతో ప్రజలు తమ స్థిరచరాస్తులను చవకగా కలవారికి కోల్పోతూ ఉరితాళ్ళను ముద్దాడుతుంటారు.

# పోలింగ్ శాతం పెంచేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ పై చర్చించిన కమిటీ

**- విద్యార్థుల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ...**

**- ప్రముఖ సామాజిక మాధ్యమమైన యూట్యూబ్ రీల్స్ ద్వారా ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించడం ద్వారా ప్రజలకు బలంగా చేరే అవకాశం ఉందన్న సభ్యుడు...**

**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** ఎన్నికలలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎషన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ గౌతం చైర్పర్సన్ గా, డిపిఆర్ఓ అరుంధతి, దూరదర్శన్ ప్రతినిధి విశ్వనాథ్, ఆల్ ఇండియా రేడియో ప్రతినిధి వెంకటరమణ శర్మ ,ఎన్ వై కే ఎస్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఐసయ్య, పిడి




మెప్మా అనిల్, ఈ డిస్టిక్ మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి సభ్యులతో ఏర్పడిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్వీప్ కమిటీ, మొట్టమొదటి సమావేశం గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో నిర్వహించారు. సమావేశంలో నోడల్ అధికారి మాట్లాడుతూ... జిల్లాలోని 5 నియోజక వర్గాలలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కు పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలనీ, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని అన్నారు. డబ్బు, మద్యం, బహుమతుల ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లైతే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చున్న విషయాన్ని యువ ఓటర్లకు తెలియజేయడం కనీస భాద్యత అని అన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణీ చేయాలని, అట్టి పత్రల పై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని అన్నారు. మెస్సేజ్ ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రతి నియోజక పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు దేశంలోని ప్రతి ఒక్కరికి సమానమని



జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కు పై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చున్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని స్వచ్ఛత, శానిటేషన్ ఆటోల అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ కృష్ణ రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ వెంకటస్వామికి పెద్దపల్లి సామంత రాజ్యం కాదు: బాల్క సుమన్ ఫైర్




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల మీద కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. గోదావరిఖనిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొప్పుల ఈశ్వర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలో వివేక్ వెంకటస్వామి కుట్రలపై మండిపడ్డారు. వివేక్ కుటుంబం పెద్దపల్లిలో సామ్రాజ్యవాద విస్తరణకు కుట్ర చేస్తుందని బాల్క సుమన్ ఆరోపించారు. వ్యాపారాలు, పదవులు, ఆస్తులు కాపాడుకోవడానికి పెద్దపల్లిని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. పెద్దపల్లి వివేక్ వెంకటస్వామికి సామంత రాజ్యం కాదని మండిపడ్డారు. వేల కోట్ల ఆస్తులున్న వివేక్ దమ్ముంటే జనరల్ సీట్లలో పోటీ చేయాలని సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రాంత దళిత సామాజిక వర్గాలను వివేక్ కుటుంబం అణగదొక్కుతుందని అన్నారు.

## తొలిసారి గగనవీధుల్లో ఎగిరిన ఎల్సిఏ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్

**బెంగుళూరు:** మేడిన్ ఇండియాలో భాగంగా నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇవాళ తొలిసారి గగనవీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఏ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది.

తన తొలి ఫ్లయిట్‌లో ఆ విమానం సుమారు 15 నిమిషాల పాటు గగనవీధిలో విహరించినట్లు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ అధికారులు చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మార్క్ 1ఏ ఫైటర్ విమానం భారతీయ చరిత్రలో కొత్త మైలురాయిని లిఖించింది. ఆ విమానం 1.15 నిమిషాలకు టేకాఫ్ తీసుకున్నది. 1.33 నిమిషాలకు అది ల్యాండ్ అయ్యింది. చీఫ్ టెస్ట్ పైలెట్ కేకే వేణుగోపాల్ ఆ ఫైటర్ విమానాన్ని నడిపారు.

## సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో పట్టాలు అందుకున్న చిన్నారులు




**శామీర్ పేట, (గరుడ వార్త) :** మండలంలోని తుర్కపల్లి సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగంలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే గురువారం నిర్వహించారు. యూకేజీ నుండి ఫస్ట్ క్లాస్ కి వెళుతున్న తరుణంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లితండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు నృత్యలతో స్కూల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఏళ్ల వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. అనంతరం వారి చేతులు మీదగా గ్రాడ్యుయేషన్ పట్టాలను చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ గౌసియా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానముతో మనసు ప్రశాంతత




**శామీర్ పేట, (గరుడ వార్త) :** ప్రతి ఒక్కరు మెడిటేషన్ చేయగలిగితే మనసు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఏకాగ్రత లభిస్తుందని మాజీ గ్రూప్ వన్ అధికారి, హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ కే ఎన్ పి రావు అన్నారు. శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్ పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవడానికి మెడిటేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మెడిటేషన్ చేయడంతో ఏకాగ్రత లభిస్తుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు మెడిటేషన్ చేయాలని చెప్పారు. ఈ అవగాహన మూడు రోజులపాటు జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను మెడిటేషన్ చేయించి ప్రశాంతంగా ఎలా లభిస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎన్ రెడ్డి, ప్రశాంతి, లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో వేడెక్కిన రాజకీయం

**హైదరాబాద్:** మేడ్చల్ నియోజకవర్గం చెంగిచెర్ల గ్రామంలో హోలీ పండుగ సంర్భంగా మహిళలపై మరో వర్గం వారు దాడికి ప్రయత్నించారన్న ఆరోపణలు రావడం రాజకీయంగా బీజేపీకి గొప్ప అవకాశంగా మారింది. బీజేపీ నేతలు వరుసగా చెంగిచెర్లను సందర్శిస్తూండటంతో.. విషయం అంతకంతకూ పెద్దదవుతోంది. మొదట కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను పరామర్శించారు. మహిళలు హోలీ పండుగ చేసుకుంటుంటే.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కొంతమంది మహిళలతో ఘర్షణకు దిగి దాడికి పాల్పడ్డార ఈ దాడిలో గర్భిణిలతో పాటు మహిళలకు తలలు పగిలి తీవ్రగాయాలయ్యాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. తర్వాత బండి సంజయ్ బుధవారం పిలుపునిచ్చి మరీ చెంగిచెర్ల వెళ్లారు. బండి పిలుపుతో.. పెద్ద ఎత్తున బీజేపీ నేతలు, హిందూ సంఘాల నేతలు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కాసేపు అక్కడి వాతావరణం రణరంగంగా మారింది. పోలీసులు ఎన్ని నిర్బంధాలు ఏర్పాటు చేసిన బండి సంజయ్ వాటిని దాటుకుని పోలీసులను తోసుకుని ముందుకు సాగాడు. అనంతరం బండి సంజయ్ ముస్లిం యువకుల దాడిలో గాయపడిన వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలనీ వాసుల పై దాడులకు పాల్పడిన వారికి శిక్ష పడే వరకు తన పోరాటం ఆగదని బాధితులకు బండి హామీ ఇచ్చారు.బండి సంజయ్ బారికెడ్లను తోసుకుంటూ పోలీసులను గాయపర్చి లోపలికి వెళ్లారని .. తమ విధులకు ఆటంకం కలిగించారని సీఐ నందీశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు బండి సంజయ్ పై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వివాదానికి కొనసాగింపుగా రాజాసింగ్ అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. బండి సంజయ్ బారికెడ్లను తోసుకుంటూ పోలీసులను గాయపర్చి లోపలికి వెళ్లారని .. తమ విధులకు ఆటంకం కలిగించారని సీఐ నందీశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు బండి సంజయ్ పై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కేంద్ర ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, బాధితులకు న్యాయం జరగకుంటే ఎంతవరకైనా పోరాడుతామని కేంద్ర మంత్రి హెచ్చరించారు. తమకు ఎన్నికలు ముఖ్యం కాదని, మహిళలు, పేదల రక్షణ ముఖ్యమని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో హోలీ పండగ సందర్భంగా హోలీ అడుకుంటున్న మహిళలపై కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. డీజే పాటలు పెట్టుకొని హోలీ సంబరాలు చేసుకుంటుండగా.. మరో వర్గానికి చెందిన వారు ఆ పాటలు ఆపాలని తెలిపారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. ఒకరిపై ఒకరు దాడి చేశారు. ఈ దాడిలో పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనకు మత రాజకీయాలు తోడయ్యాయి.


# క్యాంపుల నుంచి ఓట్లేసిన ఓటర్లు

**మహబూబ్ నగర్:** మహబుబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకూ జరగింది. కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ అఫిషియో ఓటు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఆయన ఓటు వేశారు. దాదాపుగా 90 శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల కోటా ఎన్నికలో మొత్తం 1439 మందికి ఓటు హక్కు ఉంది. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పురపాలక కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1439 మంది ఓటర్లలో 900 మంది గతంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే. కానీ.. వీరిలో చాలా మంది ఇప్పటికే హస్తం గూటికి చేరారు. ఇంకొందరు కాంగ్రెస్ కు టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ కు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేశారు. 1439 మంది ఓటర్లలో 888 మంది ఎంపీటీసీలు, 83 మంది జడ్పీటీసీలు, 449 మంది కౌన్సిలర్లు 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేశారు. ఓటర్లను రెండు ప్రధాన పార్టీలు క్యాంపులకు తీసుకెళ్లాయి. ఇతర పార్టీలు ప్రలోభ పెట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో బీఆర్?స్ క్యాంపులకు వెళ్లిన వాళ్లు కూడా పెద్దగా లేరనన అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే విజయంపై కాంగ్రెస్ పార్టీ ధీమాగా ఉంది.అధికార కాంగ్రెస్ నుంచి.. టిటిడి బోర్డు మాజీ మెంబర్ జీవన్ రెడ్డి బరిలో ఉండగా.. బీఆర్ఎస్ తరఫున జడ్పీ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, ఇండిపెండెంట్ గా సుదర్శన్ గౌడ్ పోటీ పడుతున్నారు. ఎలాగైనా సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ తపన పడుతుండగా.. అధికార కాంగ్రెస్ ఆ స్థానాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేసింది. ఏ పార్టీ వ్యూహాలు ఫలిస్తాయో చూడాలి. ఏప్రిల్ 2న ఉపఎన్నిక ఫలితం వెలువడనుంది. పూర్తి స్థాయిలో బలం ఉన్నా.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలినట్లవుతుంది.

# సీజేఐ కు 600 మంది లాయర్లు లేఖ

న్యూఢిల్లీ: దేశంలో న్యాయ వ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు సీనియర్ న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కు లేఖ రాశారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, సీనియర్ న్యాయవాది పింకీ ఆనంద్ సహా మరో 600 మంది న్యాయవాదులు పలు అంశాలను లేఖలో ప్రస్తావించారు. ముఖ్యంగా.. కొన్ని స్వార్థమూకలు రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు ఒత్తిడి వ్యూహాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. 'పొలిటికల్ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూపులు న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాయి. న్యాయ పరమైన ప్రక్రియలను ప్రభావితం చేసి, న్యాయస్థానం ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఇందు కోసం వారు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు న్యాయస్థానాల కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈ మధ్య కొందరు న్యాయవాదులు పగలు రాజకీయ నాయకులను సమర్థించడం, రాత్రి మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేయడం వంటి అంశాలు బాధాకరం' అంటూ న్యాయవాదులు లేఖలో పేర్కొన్నారు.రాజకీయ నాయకులు కొందరిపై అవినీతి ఆరోపణలు చేయడం.. ఆ తర్వాత వారినే కోర్టుల్లో సమర్థించడం వింతగా ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు.

# ముసురుకుంటున్న రజాకార్ మనస్తత్వం!




ఫాసిస్టులు పోయారు! నాజీలు నాశనమొందారు! ఎంత గట్టిగా చెప్పుకొన్నా ఇది అర్ధసత్యమే! భావజాలంగా ఫాసిజం పోలేదు. నాజీయిజమూ కనుమరుగు కాలేదు. కొత్తరూపాల్లో అవి కనపడుతూనే ఉన్నాయి. రజాకార్లు ఇప్పుడు లేరు. కానీ రజాకర్ మనస్తత్వం పుంజుకుంటోంది. జాతి, మత ఆధిక్యతా భావాలు.. ప్రజాస్వామ్యం%--% సామాజిక సమానత్వంపై వ్యతిరేకత.. అసమ్మతి అణచివేత కేంద్రంగా ఫాసిస్టు మనస్తత్వం ఉంటుంది. రజాకార్ మనస్తత్వానికి ఇదే పునాది. రజాకార్ల దురాగతాలపై ఎన్ని సినిమాలైనా తీయొచ్చు. ఎన్ని కథలైనా రాయొచ్చు. ఇప్పుడు ముసురుకుంటున్న ప్రమాదం రజాకార్ మనస్తత్వమే. రజాకార్ల ఆగడాల గురించి అలుపెరగకుండా మాట్లాడుతున్న వారే దీన్ని ప్రదర్శిస్తున్నారు. గెలుచుకున్న రాజ్యం ఎల్లకాలం ముస్లింల ఆధిపత్యం కింద ఉండాలన్న భావన రజాకార్లను నడిపించింది. ఇందుకోసం చాలా వాదనలు తెరపైకి తీసుకొచ్చారు. పాలించే అధికారం నవాబుకు కాకుండా ముస్లిం ప్రజలకే చెందుతుందనేది అందులో ప్రధానమైంది. నిజాం నవాబు కేవలం ఆ అధికారానికి పరిరక్షకుడు మాత్రమే. ఆ పరిరక్షకుడికి ప్రమాదం వస్తే ముస్లింలందరూ పోరాడాలని ప్రచారం చేశారు. అందుకోసం ముస్లింలు స్వచ్ఛంద సైనికులుగా మారాలని పిలుపునిచ్చారు.

రజాకార్ల పుట్టుకకు పూర్వరంగమిది. 1920ల నుంచి ప్రజాప్రాతినిధ్య పాలన కోసం దేశంలో ఉద్యమాలు ఊపందుకున్నాయి. నిజాం సంస్థానంలోనూ వాటి ప్రతిస్పందనలు తలెత్తాయి. ముస్లింలను సంఘటితపరచటానికి 1927లో ఏర్పాటైన ఇత్తెహాద్ ఉల్ ముసల్మీన్ సంస్థ 1936 నాటికి రాజకీయ సంస్థగా మారింది. ఇత్తెహాద్ స్థాపకుల్లో నవాబ్ బహదూర్ యార్ జంగ్ ఒకరు. సార్వభౌమాధికారం ముస్లిం ప్రజలదే అన్న సిద్ధాంతానికి రూపకర్త ఆయనే. ప్రజల్లో పెరిగే ప్రజాస్వామ్య ఆకాంక్షలను, ప్రాతినిధ్య ప్రభుత్వ ఏర్పాటును అడ్డుకోవటమే క్రమేపీ ఇత్తెహాద్ అజెండాగా మారింది. 1946లో ఇత్తెహాద్ అధ్యక్షుడిగా ఖాసింరజ్వీ ఎన్నికయ్యాడు. అప్పటి నుంచి రజాకార్లు చెలరేగిపోయారు. మూడేళ్ల పాటు నిజాం సంస్థాన రాజకీయాలను రజ్వీ శాసించాడు. రాజ్యాధికారాన్ని కాపాడుకోవటానికి నిజాం కూడా రజ్వీకి చేదోడుగా నిలిచాడు. రజ్వీ నిజాం సంస్థానంలో పుట్టలేదు. ఇక్కడ చదవలేదు. కానీ స్థానిక ముస్లింలకు తిరుగులేని నాయకుడయ్యాడు. అతని పిలుపుతో వేలమంది స్వచ్ఛంద సైనికులయ్యారు. నైజాంను శాసించటమే గాక, ప్రధానిగా ఎవరు ఉండాలో అతనే నిర్దేశించాడు. భారత్‌తో వ్యవహరించాల్సిన తీరుపై ఆదేశాలిచ్చాడు. యూపీలో పుట్టి అలీఘడ్‌లో లా చదివిన రజ్వీకి నైజాం సంస్థానంపై ఇంతపట్టు ఎలా వచ్చింది? ఆపరేషన్ పోలో (పోలీసు చర్య) అనంతరం రజ్వీపై పెట్టిన కొన్ని కేసులు ఎందుకు వీగిపోయాయి. ఘోర దారుణాలకు ఏడేళ్ల శిక్షను మాత్రమే అనుభవించి పాకిస్తాన్ ఎలా వెళ్లిపోగలిగాడు? నిజాం సంస్థానం చివరి ప్రధానిగా వ్యవహరించిన లాయక్ అలీపై కేసులెందుకు పెట్టలేదు? గృహ నిర్బంధం నుంచి పాక్‌కు ఎలా పారిపోగలిగాడు? ఉక్కుమనిషి పటేల్ హోంమంత్రిగా ఉన్నప్పుడే ఇదెలా జరిగింది? ఇలాంటి ప్రశ్నలెన్నో ఉన్నాయి. బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన నరేంద్ర చపల్‌గావ్‌కర్ వాటిల్లో కొన్నిటిని చాలా ఆసక్తికరంగా వివరించారు. 'ద లాస్ట్ నిజాం అండ్ హిజ్ పీపుల్' పేరుతో ఆయన రాసిన పుస్తకంలో అవన్నీ దొరుకుతాయి. 1900 మే 31న పుట్టిన (కొన్నిచోట్ల 1902 జూలై 17గా ఉంది) రజ్వీ న్యాయవాదిగా లాతూర్ (మహారాష్ట్ర) వచ్చాడు. అక్కడే ఇత్తెహాద్‌లో చేరాడు. అతివాదిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1946 డిసెంబరులో ఇత్తెహాద్ అధ్యక్షుడు అయ్యాడు. ఇత్తెహాద్‌కు ఆనాటికి రెండు ముఖ్యమైన లక్ష్యాలు ఉండేవి. ముస్లిం పాలక రాజ్యంగా నిజాం సంస్థానాన్ని యథాతథంగా కొనసాగించటం అందులో మొదటిది. భారత్‌లో చేరకుండా స్వతంత్రంగా ఉండటం రెండోది. మొదటి దాని కోసం ముస్లింల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టటం ప్రారంభించారు. రెండో దానికోసం భారత్‌తో విలీనం ఊసెత్తకుండా హిందువులను భయభ్రాంతులకు గురిచేశారు. కమ్యూనిస్టుల నేతృత్వంలో మొదలైన తెలంగాణ సాయుధపోరుపై కూడా రజాకార్లు విరుచుకుపడ్డారు. ముస్లిం పాలనను దెబ్బతీసే ఉద్యమంగానే రజాకార్లు దీన్ని భావించారు. రకరకాల దారుణాలు, ఉద్యమాలతో నిజాం సంస్థానం అట్టుడుకుతున్న పరిస్థితుల్లోనే దేశ విభజనకు రంగం సిద్ధమైంది. బ్రిటిషు పాలకులు దేశాన్ని వీడటం ఖాయమైపోయింది. అప్పుడే నిజాం ప్రభుత్వం కొన్ని సంస్కరణలను ప్రకటించింది. వీటి ప్రకారం ప్రతి జిల్లా నుంచి ఒక హిందూ, ఒక ముస్లిం ప్రతినిధిని చట్ట సభలకు ఎన్నుకుంటారు. జాగీరుదార్లు, సర్దార్ల ప్రతినిధులూ ఎన్నికవుతారు. ప్రభుత్వమూ మరికొందరిని నామినేట్ చేస్తుంది. ఒకటి మాత్రం స్పష్టంగా కపడుతుంది. ముస్లింల ఆధిక్యతకు ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. కాంగ్రెస్ వీటిని తిరస్కరించింది. ముస్లిం స్థానాలన్నిటినీ ఇత్తెహాద్ కైవసం చేసుకుంది. సభాపక్షం నేతగా రజ్వీ ఎన్నికయ్యాడు. ఉదారవాది, పాలనానుభవం ఉన్న ప్రధాని మీర్జా ఇస్మాయిల్‌ని రజాకార్లు పనిచేయనివ్వలేదు. విసిగిపోయి రాజీనామా చేశారు. 'రజాకార్ల ఆగడాల కట్టడికి మీ నుంచి ఒక్క మాట వస్తే చాలు' అని ఇస్మాయిల్ లేఖ రాసినా నిజాం నుంచి ఉలుకూపలుకూ లేదు. 1947 ఆగస్టు 15 నాటికి కశ్మీర్, జునాగఢ్, నిజాం సంస్థానాలు మాత్రమే భారత్‌లో విలీనానికి దూరంగా ఉన్నాయి. నిజాం ప్రతినిధి బృందం (ప్రధాని ఛత్తారీ, వాల్టర్ మాంక్టన్, సుల్తాన్ అహ్మద్)తో అప్పటికే ఢిల్లీలో పలుమార్లు చర్చలు జరిగాయి. ఇరుపక్షాలూ ఒక నిర్ణయానికి వచ్చాయి. రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు మినహా మిగతా అంశాలన్నీ నిజాం ప్రభుత్వం కిందే ఉండేటట్లుగా ముసాయిదా తయారైంది. 1947 అక్టోబరు 26న నిజాం మంత్రివర్గం దానికి ఆమోదం తెలిపింది. నిజాం కూడా అందుకు సరేనని సంతకాన్ని ఒక రోజు వాయిదా వేస్తాడు. మరుసటి రోజు ఉదయానికి పరిస్థితి భయానకంగా మారుతుంది. రజ్వీ ఆదేశాలతో రజాకార్లు ప్రతినిధి బృందం ఇళ్లను చుట్టిముట్టి బీభత్సం సృష్టిస్తారు. అత్యవసర మంత్రివర్గ సమావేశాన్ని నిజాం తన ఇంట్లో ఏర్పాటుచేసి రజ్వీని దానికి ఆహ్వానించాడు. ఒప్పందాన్ని రజ్వీ మొత్తంగా వ్యతిరేకిస్తాడు. రజ్వీని నిలువరించలేని నిజాం వైఖరికి నిరసనగా ప్రధానితో పాటు ప్రతినిధి బృందం రాజీనామా చేస్తుంది. ఆ తర్వాత ఢిల్లీలో చర్చల కోసం కొత్త ప్రతినిధి బృందం ఏర్పాటవుతుంది. ఎట్టకేలకు 1947 నవంబరు 29న భారత%--%నిజాం ప్రభుత్వాల మధ్య యథాతథ ఒప్పందం కుదురుతుంది. ఏడాది పాటు అమల్లో ఉండాల్సిన దానిపై తొలి నుంచి ఉల్లంఘనలు ఆరోపణలు వెల్లువెత్తాయి. షరతుల ప్రకారం భారత సైన్యం హైదరాబాద్ నుంచి వైదొలగింది. ఇక ఒప్పందానికి విరుద్ధంగా నిజాం ప్రభుత్వం ఆయుధ సేకరణనూ మొదలుపెట్టింది. మరోవైపు పాక్‌తో సంప్రదింపులూ మానలేదు. రహస్యంగా రూ.20 కోట్ల సహాయాన్ని అందచేసింది. భారత్ కరెన్సీ నిజాం సంస్థానంలో చెల్లుబాటు కాదని ప్రకటించింది. ఐరాస భద్రతామండలి తలుపుతట్టింది. భారత సైన్యం సంస్థానంలోకి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది.. పాక్, బ్రిటన్‌లలో ప్రభుత్వం తరఫున ప్రతినిధులనూ నియమించింది. తొలి నుంచి తమకు చేదోడుగా ఉన్న ప్రధాని మీర్ లాయిక్ అలీ అండ చూసుకుని రజాకార్లు మరింతగా విజృంభించారు. విలీనం కోసం గవర్నర్ జనరల్ లార్డ్ మౌంటన్ బాటన్ చేసిన విన్నపాలనూ నిజాం లెక్కచేయలేదు. రజాకార్ల దారుణాలు, విస్తరిస్తున్న రైతాంగ సాయుధ పోరాటం, స్వతంత్రంగా ఉండేందుకు నిజాం చేస్తున్న ప్రయత్నాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఆపరేషన్ పోలోతో అయిదు రోజుల్లోనే నిజాం ప్రభుత్వం లొంగిపోతుంది.

# మరో భారీ డ్రగ్ నెట్ వర్క్ గుట్టు రట్టు...!

**హైదరాబాద్ :** పంజాగుట్ట పోలీసులు మరో భారీ డ్రగ్ నెట్వర్క్ ను ఛేదించారు. గోవా నుంచి నగరానికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న కీలక నిందితుడితోపాటు కొన్నేళ్లుగా దేశంలో అక్రమంగా ఉంటూ హైదరాబాద్లో మత్తుపదార్థాలు విక్రయిస్తున్న పాలస్తీనా శరణార్థిని నాలుగు రోజుల క్రితం అరెస్టు చేశారు. వీరిద్దరినీ విచారించగా.. గోవా, బెంగళూరు, ముంబయిలలో ఉంటూ దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేసే 14 మంది(వీరిలో ఏడుగురు నైజీరియన్లు) స్మగ్లర్లు, హైదరాబాద్కు చెందిన 31 మంది వినియోగదారుల పేర్లు వెల్లడించారు. అరెస్టయిన ఇద్దరు నిందితుల నుంచి 4.75 గ్రాముల 10 ఎక్స్టసీ మాత్రలు, 5.18 గ్రాముల ఎండీఎంఏ, 109 గ్రాముల గంజాయి, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అల్ కాఫ్రి అలియాస్ సయీద్(38) సిరియాలో ఉండేందుకు పాలస్తీనా శరణార్థిగా ప్రత్యేక గుర్తింపు కార్డు తీసుకున్నాడు. అనంతరం 2009లో సౌదీ నుంచి విద్యార్థి వీసా తీసుకుని తన సోదరుడితో కలిసి హైదరాబాద్ వచ్చాడు. టోలిచౌకిలో ఉంటూ సైఫాబాద్ పీజీ కళాశాలలో డిగ్రీ, సెయింట్ మేరి కళాశాలలో ఎంబీఏ పూర్తి చేశాడు. 2017లోనే వీసా గడువు ముగిసినా దేశంలో అక్రమంగా ఉంటున్నాడు. పోలీసులకు పట్టుబడకుండా భారతీయుడినని నమ్మించేందుకు 2018లో ఆధార్కార్డు, పాన్కార్డు సంపాదించి బ్యాంకు ఖాతా తెరిచాడు. కొన్నాళ్లుగా బంజారాహిల్స్లో ఉంటూ డ్రగ్స్కు అలవాటుపడి విక్రయాలు మొదలుపెట్టాడు. గోవా, బెంగళూరు, ముంబయిలలో ఉండే నైజీరియన్లు ఇతర స్మగ్లర్ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్లో విక్రయిస్తున్నాడు. ఇతనిపై అమీర్పేట ఆబ్కారీ ఠాణాలో 3, బేగంపేట ఠాణాలో ఒక కేసు ఉన్నాయి. 2023 సెప్టెంబరులో సయీద్కు గోవాలోని బరోజ్ ప్రాంతంలో ఉండే డ్రగ్స్ విక్రేత రోమీ భరత్ కల్యాణితో పరిచయం ఏర్పడింది. ముంబయికి చెందిన రోమీ(40) ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి డ్రగ్స్కు అలవాటుపడ్డాడు. భారత్కు తిరిగొచ్చాక డ్రగ్స్ విక్రయాలు మొదలు పెట్టాడు. గోవాలో ఉండే నైజీరియాకు చెందిన క్రిస్ ద్వారా సరకు తెప్పిస్తుంటాడు. గతేడాది నుంచి అతని వద్ద సయీద్ కొనుగోలు చేస్తున్నాడు. గత వారం సయీద్.. 10 ఎకసీ మాత్రలు, 5 గ్రాముల ఎండీఎంఏ, 100 గ్రాముల గంజాయి కావాలని ఆర్డర్ పెట్టాడు.

# పట్నం గొంతెండుతోంది..!




**హైదరాబాద్ :** ఎండాకాలం మొదట్లోనే భానుడు భగ్గుమంటున్నాడు! రోజురోజుకూ ఇలా ఎండ మంటలు పెరుగుతుంటే.. మరోపక్క, భూగర్భజలాలు తగ్గిపోయి తగినంత తాగునీరు దొరక్క పట్నాల గొంతులు ఎండుతున్నాయి. దీంతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. ప్రజలకు తాగునీటిని అందించడానికి రకరకాల ప్రణాళికలతో సిద్ధమవుతున్నారు. వేసవి ఆరంభంలోనే పెరుగుతున్న ఎండమంటలతో.. పట్టణాల గొంతెండిపోతోంది. మార్చి నెలాఖరుకే భూగర్భజలాలు గణనీయంగా తగ్గిపోయి.. చెరువులు, నదుల్లో నీరెండిపోతుండడంతో.. ప్రజలకు తాగునీటి లభ్యత తగ్గుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజల గొంతు తడిపేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను వెతకడంతోపాటు.. ఉన్న నీటి వనరులను పొదుపుగా వాడేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 142 పట్టణ ప్రాంతాల్లో నీటిలభ్యత గణనీయంగా తగ్గింది. మార్చి నెలాఖరులోనే తాగునీటికి ఇంత సమస్య ఎదురైతే.. రాబోయే రెండు నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన పట్టణవాసుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో.. ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు సీడీఎమ్ఏ కసరత్తు చేస్తోంది. ఇందు కోసం మంగళవారం ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీ అవసరాల కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తికి తలసరి 100 లీటర్లు, కార్పొరేషన్లలో 150 లీటర్లు, మునిసిపాలిటీల పరిధిలో 135 లీటర్ల చొప్పున సరఫరా చేయాల్సి ఉంది. కానీ.. నీటి లభ్యత లేక, విద్యుత్తు సరఫరాలో అంతరాయం, మోటార్ల రిపేర్లు, పైపులైన్ల మరమ్మతుల వంటి సాంకేతిక సమస్యల వల్ల కూడా వేసవి అవసరాలకు సరిపడా తాగునీటిని పట్టణ ప్రాంత ప్రజలకు అందించడం అధికారులకు సవాలుగా మారింది.ఖ ఈ పరిస్థితిని అధిగమించేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులనూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. పట్టణ ప్రజల గొంతు తడిపేందుకు సమీపంలోని గ్రామాల్లో ఉన్న బోరుబావుల నుంచి నీరు సేకరించి ట్యాంకర్ల ద్వారా కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 103 మునిసిపాలిటీలలో ప్రస్తుతం రోజువారీ అవసరాలకు సరఫరా చేయాల్సినదానికన్నా 4.99 శాతం తక్కువ నీటిని సరఫరా చేస్తున్నారు. 12 మునిసిపాలిటీలలో 10 శాతం తక్కువగా.. మరో 10 మున్సిపాలిటీలలో 20 నుంచి 25 శాతం మేర తక్కువగా నీటిని సరఫరా చేస్తున్నారు. కోదాడ మునిసిపాలిటీలో అయితే రోజువారీ అవసరాల కన్నా 69 శాతం తక్కువ నీరు సరఫరా చేస్తున్నారు.

# ఇజ్రాయిల్ రక్షణ మంత్రితో భేటీ కానున్న అమెరికా



**వాషింగ్టన్ :** అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ మంగళవారం ఇజ్రాయిల్ రక్షణ మంత్రితో మంగళవారం సమావేశం కానున్నారు. దక్షిణ గాజా నగరమైన రఫాపై భూతల దాడులు మినహా ఇతర మార్గాల్లో హమాస్‌ను ఓడించడంపై చర్చ జరపనున్నట్లు పెంటగాన్ ఓ ప్రకటనలో తెలిపింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈ వారంలో అమెరికాలో చేపట్టనున్న పర్యటనను ఇజ్రాయిల్ రద్దు చేసినప్పటికీ.. ఆ దేశ రక్షణ మంత్రి యోవ్ గాలెంట్‌తో ఆస్టిన్ సమావేశం కొనసాగుందనిపెంటగాన్ మీడియా కార్యదర్శి మేజర్ జనరల్ పాట్ రైడర్ పేర్కొన్నారు. హమాస్‌ను బెదిరించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, అయితే పౌరుల భద్రతపై కూడా బాధ్యత వహించాలని అన్నారు. పట్టణ పరిసరాలలో కార్యకలాపాలు నిర్వహించడంతో చాలా పాఠాలు, సొంతంగాను నేర్చుకున్నామని పాట్ రైడర్ పేర్కొన్నారు. చర్చలతో సమస్యను పరిష్కరించవచ్చని కోరుకుంటున్నట్లు తెలిపారు. రఫాలోకి వెళ్లకుండా హమాస్‌ను ఓడించలేమని ఇజ్రాయిల్ పేర్కొంటోందని, అక్కడ వేలాది మంది యోధులతో కూడిన నాలుగు బెటాలియన్లు ఉన్నట్లు వెల్లడించిందని అన్నారు. ఇజ్రాయిల్ హమాస్ మధ్య తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సోమవారం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. భద్రతా మండలి ఇటువంటి తీర్మానాన్ని ఆమోదించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ తీర్మానంపై ఓటింగ్‌కు అమెరికా గైర్హాజరు కాగా, 14 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఉన్నతస్థాయి అధికారుల పర్యటనను రద్దు చేసిన సంగతి తెలిసిందే.


## ఓటరుగా నమోదైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్:** ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో టిఎల్ఎఫ్, ఎస్.ఎల్.ఎఫ్ లీడర్స్, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు, థర్డ్ జెండర్, ట్రాన్స్ జెండర్స్ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు వేయడం బాధ్యతగా భావించాలన్నారు. ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 సం.లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటరుగా నమోదు కాని వారు ఏప్రిల్, 15 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ, లేనిదీ చూసుకోవాలని సూచించారు. ఆయా సంఘాల ప్రతినిధులు ఓటింగ్ శాతం పెంచడం పై కృషి చేయాలని రోనాల్డ్ రోస్ కోరారు. కళాశాల విద్యార్థులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటు హక్కు ప్రాధాన్యత, ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. రెసిడెన్షియల్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, విద్యార్థుల ద్వారా వారి కుటుంబంలో ఓటు వేయడం పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి, ఆయా అధికారులు ఎన్నికల్లో సీనియర్ సిటిజన్స్ కు, దివ్యాంగ ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాల పై వివరించారు. వారికి సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చర్యలు చేపట్టాలని, ర్యాంప్ సదుపాయం, కనీస మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని, వీరికి సపరేట్ క్యూ లైన్/ప్రాధాన్యతనిచ్చి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా తీసుకెళ్ళి ఓటు వేయించాలని, ప్రతి లొకేషన్ లో సరిపడినన్ని వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటర్ జాబితాలో మార్కింగ్ చేయని దివ్యాంగులందరినీ మార్కింగ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 85 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు, పిడబ్ల్యుడి ఓటర్లు ఫారం -12డి కింద దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుండి ఓటు వేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## అసాంజెను అమెరికాకు అప్పగించలేం...!



**లండన్ :** వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజెను అమెరికాకు తక్షణమే అప్పగించడం కుదరదని బ్రిటన్ కోర్టు స్పష్టం చేసింది. అమెరికా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం వుందని పేర్కొంది. దీనితో అమెరికాకు తన అప్పగింతను సవాలు చేస్తూ అసాంజె పోరాడేందుకు మరో అవకాశం లభించినట్లయింది. అనేక కారణాల రీత్యా అసాంజె అప్పగింతను సవాలు చేయడానికి అవకాశం వుందని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులు తమ రూలింగ్‌లో చెప్పారు. ఉన్నత స్థాయిలో రహస్యంగా వుంచాల్సిన అమెరికా మిలటరీ రికార్డులను, దౌత్య సమాచారాన్ని వెల్లడించినందుకు గూఢచర్య చట్టం కింద 18 అభియోగాలపై అసాంజెను విచారించాలని అమెరికా భావిస్తోంది. అమెరికాకు అప్పగించడానికి బ్రిటన్ ఆమోదం తెలియజేయడాన్ని సవాలు చేసేందుకు అసాంజె తరపు న్యాయవాదులు అనుమతి కోరారు. అసాంజె ప్రాసిక్యూషన్ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో వుందని వారు పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగం మొదటి సవరణపై అసాంజె ఆధారపడవచ్చా? లేదా? ఆయన మరణ శిక్షకు లోబడి వుండవచ్చా? లేదా? అన్న ప్రశ్నలపై అమెరికా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాల్సి వుందంటూ కోర్టు అమెరికా అధికారులకు మరో అవకాశాన్ని ఇచ్చింది. ఆ హామీలు రానట్లైతే, అసాంజెను అప్పీల్ చేసుకోవడానికి అనుమతిస్తామని వారు తెలిపారు. దీనిపై తదుపరి విచారణ మే 20న జరగనుంది. అసాంజె చర్య వల్ల తమ ఏజెంట్ల ప్రాణాలు చిక్కుల్లో పడ్డాయని, ఆయన నేరాన్ని క్షమించేది లేదని అమెరికా వాదిస్తోంది.

# తీర్మానాన్ని అమలు చేయాల్సిందే....



**న్యూయార్క్ :** రంజాన్ మాసం ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది. కాబట్టి తక్షణమే కాల్పుల విరమణకు భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని అరబ్బు దేశాలతో సహా పలు దేశాలు డిమాండ్ చేశాయి. భద్రతా మండలి తీర్మానాన్ని అమలు చేసి తీరాల్సిందేనని ఐరాస చీఫ్ గుటెరస్ ఉద్ఘాటించారు. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధాన్ని ఆపేందుకు భద్రతా మండలి తీర్మానం చేయడానికి ఆరు మాసాలు పట్టిందని, ఇప్పటికైనా తీర్మానం చేసినందుకు సంతోషమని ఐరాసలో పాలస్తీనా డిప్యూటీ శాశ్వత పరిశీలకులు మజీద్ బమ్యా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాల్పుల విరమణకు డిమాండ్ చేసినందుకు భద్రతా మండలికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అల్జీరియా రాయబారి అమర్ బెండ్‌జామా అన్నారు. గాజాలో కాల్పుల విరమణ తీర్మానానికి భద్రతా మండలి ఓటేస్తే చాలదు. ఈ తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా మండలి తీసుకోవాలని బ్రిటన్ లేబర్ పార్టీ నాయకుడు, నార్త్ ఇస్లింగ్టన్ ఎంపి జెరిమి కార్బిన్ అన్నారు. గాజాపై యుద్ధం మానవాళికే మాయని మచ్చ. ఇప్పటికే 32వేల మందికిపైగా అమాయక పాలస్తీనా పౌరులు మరణించారు. శాంతి, న్యాయం, స్వతంత్ర పాలస్తీనా కోసం మన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గాజాలో ఆక్రమించిన ప్రాంతాల నుంచి ఇజ్రాయిల్ దళాల తక్షణ ఉపసంహరణకు ఈ తీర్మానం బాటలు వేస్తుందన్న ఆశాభావాన్ని పీస్ అండ్ జస్టిస్ ప్రాజెక్టు ఉద్యమ కార్యకర్త లీసెస్టర్ ఈస్ట్ ఎంపి ఆ్లడియా రెబ్ వ్యక్తం చేశారు. పాలస్తీనా పట్టణం రఫాపై భూతల దాడులకు ఈ తీర్మానంతో బ్రేక్ పడుతుందని ఐరాసలో అరబ్ ప్రతినిధి అమర్ బెండ్జా అన్నారు. స్టాప్‌ది వార్ కోయెలేషన్ కన్వీనర్ లిండ్సే జర్మన్ అన్నారు. గాజాలో క్షామం ఇజ్రాయిల్ పుణ్యమేనని ఆయన విమర్శించారు.

## ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల దాడిని ఖండించిన పిసిఐ

**న్యూఢిల్లీ :** లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్) మార్చి 21వ తేదీన అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యకర్తలు, నేతలు గత ఆరు రోజులుగా నిరసన చేస్తున్నారు. అరెస్టయిన కేజ్రీవాల్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం రోజు కూడా ఆప్ కార్యకర్తలు, నేతలు ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు చేశారు. ప్రధాని నివాసం వద్ద ఘోరావ్‌కు యత్నించారు. ఈ ఆందోళనలకు సంబంధించిన న్యూస్‌ని కవర్ చేయడానికి వచ్చిన జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు విరుచుకుపడ్డారు. ఫొటోలను తీసేందుకు యత్నించిన ఇద్దరు ప్రముఖ న్యూస్ ఛానెళ్లకు చెందిన ఫొటో జర్నలిస్టులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. కొందరు పోలీస్ అధికారులు ఇండియా టు డే గ్రూప్‌కు చెందిన అరుణ్ ఠాకూర్ అనే సీనియర్ ఫొటో జర్నలిస్టు గొంతు పట్టుకున్నారు. హిందుస్తాన్ టైమ్స్‌కు చెందిన మరో ఫొటో జర్నలిస్టు సల్మాన్ అలీ మోచేతిని విరగ్గొట్టారు. ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల దాడిని పిసిఐ



(ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా) తీవ్రంగా ఖండించింది. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. 'రాజకీయ నిరసనలను కవర్ చేయడం రిపోర్టర్లు, ఫొటో జర్నలిస్టుల విధి. వారి విధులను నిర్వర్తించకుండా పోలీసులు అడ్డుకున్నారు. వారిపై దాడికి పాల్పడినట్లు ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తుంది. జర్నలిస్టులపై, ఫొటో జర్నలిస్టులపై ఏ రూపంలోనైనా దాడి చేయడం ఆమోదయోగ్యం కాదు.' ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిసిఐ ప్రకటనలో వెల్లడించింది.

# ఢిల్లీలో నిరసన సెగలు



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, కార్యకర్తలు ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద ఘెరావ్‌కు యత్నించారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్', 'కేజ్రివాల్ జిందాబాద్' అన్న నినాదాలు ఆ ప్రాంతమంతటా హోరెత్తాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ఇక్కడి పటేల్ చౌక్ నుంచి బయల్దేరిన ప్రదర్శన తుగ్లక్ రోడ్డు మీదుగా లోక్‌మాన్య మార్గ్‌లో అత్యంత భారీ భద్రత నడుమ ఉండే ప్రధాని మోడీ నివాసం వైపు సాగింది. ప్రదర్శన పటేల్ చౌక్ వద్దకు చేరుకోగానే ఢిల్లీ పోలీసులు విరుచుకుపడ్డారు. దొరికినవారిని దొరికినట్లు పోలీస్ వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్ కు తరలించారు. ఆప్ కార్యకర్తల నిరసనల నేపథ్యంలో ప్రధాని నివాసం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. సెంట్రల్ ఢిల్లీలోని మెట్రో స్టేషన్ల వద్ద అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. లోక్ కల్యాణ్ మార్గ్ మెట్రో స్టేషన్‌కు వెళ్ళే, వచ్చే మార్గాలను భద్రతా కారణాలను సాకుగా చూపి మూసివేశారు. పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు.

## మాదకద్రవ్యాల కేంద్రంగా భారత్...!

బ్రెజిల్ నుంచి విశాఖ రేవుకు భారీ మొత్తంలో ఒక కంటెయినర్‌లో వచ్చిన మాదక ద్రవ్యాల గురించి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 'సంధ్య ఆక్వా కంపెనీ' చిరునామాతో వచ్చిన వాటి మార్కెట్ విలువ యాభై వేల కోట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఆక్వా మేత తయారీకి అవసరమైన పొడి ఈస్టు పులియపెట్టేందుకు అవసరమైన శిలీంధ్రము)ను తెప్పించామే తప్ప దానిలో మాదక ద్రవ్యాల గురించి తమకు తెలియదని సదరు కంపెనీ చెబుతోంది. దీని వెనుక తెలుగుదేశం, వైసిపి, బిజెపి నేతలు కంపెనీ యజమానులతో సంబంధాల గురించి పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. బ్రెజిల్ ఎన్నికల్లో లూలా గెలిచినపుడు వైసిపి పక్ష నేతగా అభినందనలు పంపానే తప్ప వేరే సంబంధాలేవీ లేవని విజయసాయి రెడ్డి ప్రకటించుకున్నారు. సాక్షి పత్రిక వెలువరించిన కథనం తన ప్రతిష్టకు భంగం కలిగించినందున రూ.20 కోట్లకు దావా వేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రకటించారు. వివరాలు పూర్తిగా తెలియక ముందే చంద్రబాబు, లోకేష్ ముందుగానే స్పందించారంటే వారికి ముందే తెలుసు అన్నట్లుగా వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విశాఖ రేవులో రాష్ట్ర అధికారులు సిబిఐకి సహకరించలేదనే విమర్శలు వచ్చాయి. వైసిపి నేత అభినందనలు తెలిపారంటే మాదక ద్రవ్యాలతో లూలాకూ సంబంధం ఉండవచ్చనే అనుమానాలు కలిగే విధంగా కొన్ని పత్రికల్లో రాతలు ఉన్నాయి. ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో మాదక ద్రవ్యాల తయారీ, సరఫరా ఒకటి. లాటిన్ అమెరికాలో ముఠాలు అక్కడి ప్రభుత్వాల కూల్చివేతకు, ప్రజాస్వామ్యానికే ముప్పుగా ఈ ముఠాలు పరిణమించాయి. మన దేశ భద్రతకూ ప్రమాదం వస్తున్నదని అనేక మంది హెచ్చరిస్తున్నారు. గతంలో మన దేశం మాదకద్రవ్యాల సరఫరా మార్పిడి కేంద్రంగా ఉండగా ఇప్పుడు ఒక పెద్ద మార్కెట్‌గా కూడా రూపొందినట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇటీవలి సంవత్సరాలలో భారీ మొత్తాలలో పట్టుబడుతున్నాయి. గత ఏడాది పాకిస్తాన్ నుంచి వచ్చిన రూ.25 వేల కోట్ల విలువగల మాదక ద్రవ్యాలను మన అధికారులు పట్టుకున్నారు. అంతకు ముందు గుజరాత్ లోని ముంద్రా రేవుకు వచ్చిన రూ.21 వేల కోట్ల విలువగల మూడు వేల కిలోల మాదక ద్రవ్యాలను పట్టుకున్న అంశం తెలిసిందే. రవాణా జరుగుతున్న వాటిలో పట్టుకుంటున్న మొత్తాలు స్వల్పమే అన్న సంగతి తెలిసిందే. గతేడాది 650 బిలియన్ డాలర్ల విలువ గల లావాదేవీలు జరిగినట్లు అంచనా. చట్ట విరుద్ధమైన ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల్లో 30 శాతమని అంచనా. మాదకద్రవ్యాల ముఠాలు మన దేశంపై కేంద్రీకరిస్తున్నట్లు పట్టుబడుతున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి. లాటిన్ అమెరికా దేశాల సంఘటిత ముఠాలు ఆసియా, అందులోనూ మన దేశం మీద కేంద్రీకరించటానికి కారణం నడమంత్రపు సిరి వచ్చిన కుటుంబాలు, వారి సంపదలు పెరగటంతో పాటు మాదక ద్రవ్యాల వాడకం కూడా పెరుగుతున్నది. అమెరికా, ఇతర ధనిక దేశాలలో వీటి వినియోగం గరిష్ట స్థాయికి చేరి మార్కెట్ పెరగకపోవటం, సింథటిక్ డ్రగ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వటం వంటి కారణాలతో కొత్త మార్కెట్ల వేటలో మనదేశం మీద కేంద్రీకరించారు. కొకెయిన్ తయారీకి అవసరమైన కోకా ఉత్పత్తి, దిగుబడి ఇటీవలి కాలంలో లాటిన్ అమెరికాలో విపరీతంగా పెరిగింది. కొత్త ప్రాంతాలు, దేశాలకు అది విస్తరించింది. మార్కెట్‌లో పోటీ, సరఫరాకు కొత్త మార్గాలను వెతుకుతున్నారు. మాదక ద్రవ్యాల మాఫియా కుట్రలకు బలైన వారిలో ప్రస్తుత బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వా ఒకరు. లాటిన్ అమెరికాలో అనేక మంది రాజకీయ నేతల్ను, మాఫియా డాన్లకు పెద్ద తేడా కనపడదు. అనేక దేశాల్లో వీరు ప్రజాస్వామిక, వామపక్ష నేతల సారథ్యంలో ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చివేయటం, అనేక మంది నేతల అపహరణ, హత్యల్లో భాగస్వాములు. బ్రెజిల్, మెక్సికో మాదక ద్రవ్య మాఫియాలకు పెట్టింది పేరు. వారు మిలిటరీతో సహా అన్ని రంగాలలో ప్రవేశించారు. అనేక దేశాల పాలకులను తెర వెనుక ఉండి నడిపించేది వారే. వామపక్ష ఉద్యమాలను అడ్డుకొనేందుకు అమెరికా ఇలాంటి శక్తులకు పూర్తి మద్దతు, అవసరమైన మారణాయుధాలను అందిస్తోంది. వారిని ప్రజాస్వామిక పరిరక్షకులుగా చిత్రిస్తోంది. బ్రెజిల్‌లో ఇలాంటి ముఠాలను అడ్డుకొనేందుకు, రవాణా నిరోధానికి లూలా ప్రభుత్వం త్రివిధ దళాల నుంచి వేలాది మిలిటరీ, ఇతర భద్రతా సిబ్బందిని రేవులు, విమానాశ్రయాల్లో నియమించాల్సి వచ్చిందంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2023 నవంబరులో ప్రారంభించిన వేట ఈ ఏడాది మే నెల వరకు జరుగుతుందని లూలా ప్రకటించారు. దీన్ని అడ్డుకొనేందుకు మాఫియా గ్యాంగులు అనేక బస్సులు, ఒక రైలును దగ్ధం చేశాయి. అనేక నగరాల్లో ఈ శక్తుల ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయలేని స్థితి ఉంది. ఒక వైపు ఈ ముఠాలతో చేతులు కలిపిన రాజకీయ ప్రత్యర్థులు, మరోవైపు ఈ గ్యాంగ్‌లను ఎదుర్కొనేందుకు లూలా పని చేయాల్సి వస్తోంది. ఈ అణచివేత కారణంగానే బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్ తరలించి ఉండవచ్చు. మూడు దశాబ్దాల క్రితం 1993లో బ్రెజిల్ సావోపాలో నగర జైల్లో నేరగాళ్ల మధ్య కొట్లాట జరిగింది. కారణం ఏమిటంటే ఫస్ట్ కాపిటల్ కమాండ్ అనే కొత్త మాఫియా ఏర్పడటమే. ఇప్పుడది లాటిన్ అమెరికాలో, ప్రపంచంలో అతి పెద్ద ముఠాగా ఎదిగింది. దానిలో నలభైవేల మంది జీవిత కాల సభ్యులు, మరో అరవై వేల మంది దానితో సంబంధాలు కలిగి ఉన్నారు. వారు వివిధ దేశాల్లో విస్తరించారు. పోర్చుగల్ రాజధాని లిస్బన్ నగరంలోని జైళ్లలో ఈ ముఠాకు చెందిన వెయ్యి మంది ఉన్నారని అక్కడి అధికారులే గతేడాది వెల్లడించారు. ఈ ముఠా నైజీరియాలో కూడా పెద్ద ఎత్తున విస్తరించింది. మన దేశంలో అనేక మంది నైజీరియన్లు మాదకద్రవ్యాలతో పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.

# నేల మీద పడుకుంటే ఇన్ని లాభాలా.....!

గతంలో ఎక్కువమంది నేల మీద చాపలు బంతలు పరుచుకొని నిద్రించేవారు.. కానీ ఈ మధ్యకాలంలో మెత్తటి బెడ్లపైన పడుకుంటే హాయిగా నిద్ర పడుతుందని చాలామంది వీటి మీద నిద్రిస్తూ ఉన్నారు. అయితే ఇందుకోసం కొన్ని వేలకు వేలు ఖర్చుపెట్టి మరి బెడ్స్ ని కొనుగోలు చేస్తూ ఉన్నారు. కానీ బెడ్ పైన కంటే నేలపైన పడుకుంటేనే చాలా మేలు జరుగుతుందని పలువురు వైద్యులు సైతం తెలియజేస్తున్నారు. సాధారణంగా భుజం నొప్పి లేదా కండరాలను నొప్పితో ఇబ్బంది పడేవారు నేలపైన పడుకోవాలని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. నిద్ర సమస్యలు ఉన్నవారు కూడా స్లీపింగ్ స్టైల్స్ ని కూడా మార్చుకోవాల్సి ఉంటుందట. వెన్ను నొప్పితో ఇబ్బంది పడేవారు నేల మీద పడుకోవడం మంచిదని తెలియజేస్తున్నారు.. అయితే మెత్తటి పరుపు పైన పడుకోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయని తెలుపుతున్నారు. నేల మీద పడుకుంటే వెన్ను నొప్పికి సైతం పెట్టవచ్చని.. అంతేకాకుండా హిప్లెక్సర్ల సైతం ఉపశమనం లభిస్తుందని దీనివల్ల నడుము నొప్పి కూడా తగ్గిపోతుందని తెలిపారు. సాధారణంగా ఉదయం లేవగానే చాలామంది కాసేపు కూర్చోకుండా లేస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆఫీసులో చాలా గంటల తరబడి కూర్చునేవారు.. మెడ నడుము నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు.. ఇలాంటివారు నేల మీద పడుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. నేలపైన నిటారుగా పడుకుంటే నడుము నొప్పి మెడ నొప్పి వంటివి తగ్గిపోతాయట. పనిలో ఒత్తిడి జీవన విధానంలో మార్పుల వల్ల నిద్రలేని సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటే నేల మీద పడుకోవడం వల్ల అలాంటి ఒత్తిడి తగ్గి మంచి సుఖ నిద్ర పడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడే వారికి కూడా ఇది చాలా ఫలితాన్ని అందిస్తుందట.



## సెల్ఫీతో బయటపడ్డ ప్రాణాంతక వ్యాధి...?



ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు టెక్నాలజీతో పాటు పరుగులు పెడుతున్నారు.ఒకప్పటి వారి జీవన విధానం ప్రజెంట్ వారి జీవనశైలిలో కూడా మార్పులు గమనిస్తూనే ఉన్నాం.అందరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది.ఏ ప్రదేశానికి వెళ్లిన సెల్ఫీ దిగుతూ సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు.ఈ క్రమంలోనే ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. అయితే అమెరికాకు చెందిన ఒక మహిళ న్యూయార్క్ లో పర్యటనకు వెళ్లింది.అక్కడ ఆమెకు ఒక వింత అనుభవం ఎదురైంది.సందర్శన సమయంలో సెల్ఫీ తీసుకుంటుంది. ఈ క్రమంలో ఆమె విచిత్రమైన మార్పును గమనించింది.ఇది ఏంటి అని వెంటనే వైద్యున్ని సంప్రదించగా అది బ్రెయిన్ ట్యూమర్ అని నిర్ధారించారు.నిజానికి ఇది అందరినీ చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుంది.సెల్ఫీ తీసుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించడం అంటే నమ్మాలా అనే సందేహం మీలో కలుగవచ్చు.కానీ ఇది నమ్మాల్సిందే. అమెరికాకు చెందిన 33ఏళ్ల మహిళ న్యూయార్క్ పర్యటనకు వెళ్లింది.అక్కడే ఉన్న తన బంధువులతో కలిసి న్యూయార్క్ అందాలను చూడాలని బయలుదేరారు.ఈ క్రమంలో ఒక అందమైన ప్లేస్ అదే సిక్స్త్ అవెన్యూలోని పూల్, ఫౌంటైన్ల వద్ద ఆమే సెల్ఫీ తీసుకుంటుండగా ఆ ఫొటోలో ఆమె కనురెప్ప వాలిపోయినట్టు ఉంది.దీంతో ఆమె షాక్ కి గురైంది. ఆమె ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత న్యూరాలజిస్ట్‌ను సంప్రదించింది. ఆమె కు వెంటనే ఎమ్ఆర్ఐ చికిత్స చేయించారు.ఆ చికిత్స అనంతరం రిపోర్ట్స్ వచ్చాయి.

## చేతులు సరిగా కడుక్కోవడం లేదా..?




హ్యాండ్‌వాష్.. జీవినశైలిలో ఇప్పుడు ఇదే ముఖ్యమైన అంశంగా మారింది. చేతుల ద్వారానే మనకు అనేక వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు గుర్తించారు. అందుకే హ్యాండ్‌వాష్ కోసం ఒక డే కూడా నిర్వహిస్తున్నారు. ఇక కరోనా తర్వాత హ్యాండ్ వాష్‌పై అందరికీ అవగాహన పెరిగింది. అయితే కరోనా తగ్గుముఖం పట్టాక మళ్లీ శుభ్రం చేసుకునే అలవాటు మర్చిపోతున్నారు. చేతులు కడుక్కుంటే చాలా వ్యాధులు మన దరి చేరవు. మనం బయట తిరిగి వస్తాం. ఇంట్లో అమ్మ చేతులు, కాళ్లు కడుక్కో అని చెబుతుంది. కానీ అది పట్టించుకోం. నేరుగా వంటింటిలోకి వెళ్లి.. అన్ని చూస్తాం. ఏదైనా తీసుకుని తినేస్తాం. అయితే ఇలా బయట నుంచి వచ్చినప్పుడు చేతులు కడుక్కోకుంటే కొన్ని రకాల సమస్యలు వస్తాయి. అందుకే శుభ్రంగా ఉండాలి. తర్వాత ఆసుపత్రులకు డబ్బులు పెట్టాల్సిన పరిస్థితి రాదు. అంటు వ్యాధులు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా మారాయి. ఈ వ్యాధులకు అపరిశుభ్రమైన చేతులు వారధిగా మారుతున్నాయి. కరోనాతోపాటు అనేక జీజనల్ వ్యాధుల వ్యాప్తికి మురికి చేతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతులు అడ్డుపెట్టుకుంటాం. తర్వాత ఎవరో ఒకరికి షేక్ హ్యాండ్ ఇస్తాం. మీ చేతుల నుంచి బ్యాక్టీరియా వారికి చేరుతుంది. దీంతో సమస్య పెద్దది అవుతుంది. ఇతరులు కూడా మీకు షేక్ హ్యాండ్ ఇచ్చినప్పుడూ అదే సమస్య వస్తుంది. అటువంటి పరిస్థితిలో మీ చేతులను సబ్బుతో కేవలం 20 సెకన్ల పాటు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు.

## తమలపాకే కదా అని పారేస్తున్నారా....?




తమలపాకును ఈ రోజుల్లో చాలా మంది వాడుతున్నారు. పూజలు చేస్తున్న చాలా మంది తాంబూలం ఇస్తే కచ్చితంగా తమలపాకు ఉంటుంది. కానీ ఈ తమలపాకును పారేసే వారే ఎక్కువ. మరో ముఖ్య విషయం ఏంటంటే.. భోజనం చేసిన తర్వాత పాన్ తినడానికి ఇష్టపడే వారు ఎందరో ఉన్నారు. ఆహారం జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది. తమలపాకు నీల్లు చాలా మంచివి అని చెబుతున్నారు నిపుణులు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. తమలపాకు నీరు జలుబు, దగ్గుకు మేలు చేస్తుంది. మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి.. ఇంతకీ అవేంటంటే.. 3-4 తమలపాకును నీటిలో కడిగి మూడు గ్లాసుల నీటిలో మరిగించాలి. నీరంతా మరిగి ఒక గ్లాస్ నీరు అయినప్పుడు చల్లార్చి రోజుకు రెండు మూడు సార్లు తాగాలి. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి అంటున్నారు నిపుణులు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో తోడ్పడుతాయి. అందుకే ఈ వ్యాధి ఉన్నవారు ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఈ రోజుల్లో మలబద్ధకం సమస్యతో బాధ పడే వారు ఎక్కువగా ఉన్నారు. ఈ సమస్య ఉన్నవారికి కూడా తమలపాకు వాటర్ మంచి ప్రయోజనాలను అందిస్తుంది.యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉన్న తమలపాకు నీరు దగ్గు, పిత్త దోషాలను నయం చేయడంలో మంచి ఔషధం. గొంతు వాపును, ఛాతీలో పేర్కొని పోయిన కఫాన్ని తొలగిస్తుంది. వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలు ఉంటే కూడా తమలపాకు నీరు చాలా ఉపయోగపడుతాయి. తమలపాకు నీరు జీర్ణ శక్తిని సమతుల్యంగా ఉంచడంలో తోడ్పడుతుంది. ఈ నీటి వల్ల జీర్ణ శక్తి ఆరోగ్యంగా ఉంటుంది.తమలపాకు వాటర్ తో చెడు వాసన కూడా దూరం అవుతుంది. దీనితోపాటు దంతాలను కూడా శుభ్రపరుస్తుంది. మరి తెలుసుకున్నారు కదా తమలపాకు నీటి వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. ఇంకెందుకు ఆలస్యం ఈ సారి ఓసారి ట్రై చేయండి. కానీ జాగ్రత్త సుమ. కొత్తగా ఏది ట్రై చేసినా కాస్త క్షుణ్ణంగా పరిశీలించాల్సిందే.

## గుండె సమస్యలు ఉంటే గుడ్డు తినవచ్చా......?




గుడ్లు.. ప్రతి ఒక్కరు కూడా ఇష్టంగా తినే ఈ గుడ్ల గురించి చాలా మందికి అనుమానాలు, అపోహలు ఉంటాయి. రోజు గుడ్డు తినాలా? వద్దా? తింటే లావు అవుతారా?కొలెస్ట్రాల్ పెరుగుతుందా. అనే భయం ఉంటుంది. అనేక ప్రయోజనాలు ఉన్న కొలెస్ట్రాల్ పెరుగుతుందనే భయం మాత్రం చాలా మందిలో ఉంటుంది. ఇంతకీ గుడ్లను తినవచ్చా? లేదా? ఎన్ని తినాలి? అనే వివరాలు ఇప్పుడు చూసేద్దాం.. ప్రతి గుడ్డులో కొలెస్ట్రాల్ మాత్రం తప్పక ఉంటుంది. అయినా కానీ ఈ కొలెస్ట్రాల్ పెద్దగా ప్రభావం చూపదని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా గుండెకు ప్రభావం చూపుతుందనే భయం కూడా లేదంటున్నారు. దీని వల్ల గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం మాత్రం ఉండదట. గుడ్డు పోషకాహార శక్తి కేంద్రాలుగా ఉంటాయనే విషయం తెలిసిందే. వీటిలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ అనేకం. అంతేకాదు ఇందులో కోలిన్ కూడా ఉంటుంది కాబట్టి మెదడు కూడా ఆరోగ్యం ఉంటుంది.లాటిన్, జియాక్సంథిన్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పదార్థాలు కళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో మంచి పాత్ర పోషిస్తాయి. ఇక గుడ్డులోని పచ్చసొన లో ఉండే రిబోఫ్లేవిన్ ఆరోగ్యంగా ఉండడానికి, పెరుగుదలకు అవసరమయ్యే విటమిన్ డి ఎముకలను ఆరోగ్యంగా ఉంచేలా తోడ్పడుతుంది. ఇక విటమిన్ బి-12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది గుడ్డ పచ్చసొన.

## మీరు తాగే నీళ్లు మినరల్ నా....




వేసవి కాలం వచ్చేసింది. ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరదు. ఇక ప్రయాణాల్లో అయితే మరింత ఎక్కువ నీళ్లు తాగుతాం. అయితే ఎక్కడ పడితే అక్కడ నీళ్లు తాగితే గొంతు పాడవుతుంది. కలుషిత నీరుతో వాంతులు విరోచనాలు అవుతాయి. దీంతో చాలా మంది ప్రయాణికులు వాటర్ బాటిల్ కొని తాగుతుంటారు. బాటిల్ నీళ్లు చాలా శుభ్రమైనవని భావిస్తారు. అయితే, నీళ్ల వ్యాపారం కోట్ల రూపాయాల్లో సాగుతుండడంతో చాలా కంపెనీలు పుట్టుకొచ్చాయి. జనరల్ వాటర్‌నే బాటిళ్లలో నింపి మినరల్ వాటర్‌గా అమ్మేస్తున్నాయి. మీరు డబ్బులు పెట్టి కొని తాగే బాటిల్‌లో ఉన్నవి మినరల్ వాటరేనా అంటే చాలా మంది అవుననే అంటారు. కానీ చాలా మంది ఇలానే మోసపోతున్నారు. ఎందుకంటే కంపెనీలు జనరల్ వాటర్‌ను మినరల్ వాటర్‌గా అంటగడుతున్నాయి. అయితే మినరలా జనరలా ఇలా తెలుసుకోవచ్చు. ఐఎస్ఐ మార్కుతోపాటు 14543 నంబర్ ఉన్నా కూడా నీళ్ల మినరల్ కాదని డౌట్ వస్తే ఇలా చేయాలి. బీఐఎస్ కేర్ అనే యాప్ ఓపెన్ చేసి అందులో ఐఎస్ఐ వెరిఫై లైసెన్స్ డీటెయిల్స్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత ఐఎస్ఐ మార్కు కింద ఉన్న నంబర్‌ను ఎంటర్ చేయాలి. దీంతో ఆ బాటిల్ ఏ కంపెనీకి చెందినది, ఎక్కడ తయారు చేశారు అనే వివరాలు తెలుస్తాయి. ఆ నీటిలో ఉన్న మినరల్స్, దాని లైసెన్స్, వ్యాలిడిటీ అన్ని వివరాలు కనిపిస్తాయి. మీరు కొన్నవాటర్ బాటిల్ ఫేక్ అని నిర్ధారణ అయితే బీఐఎస్‌కేర్ యాప్‌లోనే ఫిర్యాదు కూడా చేయవచ్చు. వెంటనే యాజమాన్యంపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.ఫోన్‌లో బీఐఎస్ కేర్ యాప్ ఉంటే మనం తాగే నీళ్లు మంచివా కావా ఇట్టే తెలుసుకోవచ్చు.
ఆ తర్వాత ఐఎస్ఐ మార్కు కింద ఉన్న నంబర్‌ను ఎంటర్ చేయాలి. దీంతో ఆ బాటిల్ ఏ కంపెనీకి చెందినది, ఎక్కడ తయారు చేశారు అనే వివరాలు తెలుస్తాయి. ఆ నీటిలో ఉన్న మినరల్స్, దాని లైసెన్స్, వ్యాలిడిటీ అన్ని వివరాలు కనిపిస్తాయి. మీరు కొన్నవాటర్ బాటిల్ ఫేక్ అని నిర్ధారణ అయితే బీఐఎస్‌కేర్ యాప్‌లోనే ఫిర్యాదు కూడా చేయవచ్చు.

## వీటిని తింటే మెదడు దెబ్బతినడం ఖాయం..?



మన బాడీలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో మెదడు మొదటి ప్లేసులో ఉంటుంది.దానిని ఆరోగ్యంగా ఉంచడానికి ఖచ్చితంగా సరైన పోషకాహారం అవసరం.నిజానికి మెదడు మన తలభాగంలో కపాలంతో రక్షించబడి ఉంటుంది.మన జ్ఞానేంద్రియాలన్నింటికి మెదడు ఎంతో ముఖ్యమైన కేంద్రం.అన్ని అవయవాల్లో మెదడు చాలా స్పెషల్.
ఎందుకంటే మెదడుకు తనంతట తానే సొంతంగా మరమ్మతులు చేసుకునే గుణం ఉటుంది. ఇంకా మనం ఏం చేయాలన్నా.. తినాలన్నా కూడా మెదడు ఆజ్ఞతోనే జరుగుతుంది. మన మెదడు బలంగా ఉంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అందుకే మిగిలిన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ, మెదడును పట్టించుకోకపోతే అంతా వ్యర్థమే.. ఏమి ఉపయోగం ఉండదు.అయితే, మన మెదడుకు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని ఆహారాలు సహాయపడతాయి.వీటి వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కానీ.. కొన్ని ఆహారాలు మాత్రం మెదడుకు ఖచ్చితంగా తీవ్ర హాని కలిగిస్తాయి.అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.కొందరు టీ,కాఫీని కూడా ఎక్కువగా తీసుకుంటారు. ఎందుకంటే ఈ రెండింటిలోనూ పెద్ద మొత్తంలో కెఫిన్ ఉంటుంది. ఇది నేరుగా నాడీ కణాలను ప్రభావితం చేస్తుంది. నిద్రను దూరం చేయడానికి సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలంలో మెదడుకు మంచిది కాదు.ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెపోటు బాధితులుగా మారతారు. అంతేకాకుండా, ఆయిల్ ఫుడ్ కూడా మన మెదడుకు హాని చేస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, వేయించిన ఆహారాలు, డాల్డా వంటి అధిక మొత్తంలో నూనె, కొవ్వు ఉన్న ఆహారాలు మెదడు ఆరోగ్యానికి హానికరం.ఇంకా అలాగే పంచదార లేదా తీపి పదార్థాలు అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని మనం తరచుగా చెబుతుంటాం. కానీ మితిమీరిన తీపి పదార్థాలు తినడం మెదడుకు మంచిది కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది ఇన్సులిన్ నిరోధకతను కలిగించడమే కాకుండా మెదడుకు గణనీయమైన నష్టాన్ని కూడా కలిగిస్తుంది.చాలా మంది వేగంగా తింటారు. అయితే వేగంగా తినడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, మెదడుకు సరైన మొత్తంలో న్యూరోట్రాన్స్‌మిటర్లు అందవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పైగా ఇది పొగాకును ఎక్కువగా తీసుకున్న దానికంటే హానికరం.. అతివేగంగా తినడం, ధూమపానం రెండూ కూడా మన జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తాయి.
చేసుకునే గుణం ఉటుంది. ఇంకా మనం ఏం చేయాలన్నా.. తినాలన్నా కూడా మెదడు ఆజ్ఞతోనే జరుగుతుంది. మన మెదడు బలంగా ఉంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.



# ఆయనపైనే భారమంతా!

దీంతో మూవీ యూనిట్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మ్యూజికల్ ప్రమోషన్లు స్టార్ చేసింది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ ఖుషి వంటి మ్యూజిక్ హిట్ తర్వాత ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ చిత్రంలో నటిస్తున్నారు. తనకు గీతా గోవిందం వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందించిన పరశురామ్ తో మరోసారి చేతులు కలిపారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం.. సమ్మర్ కానుకగా రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఐరనే వంచాలా ఏంటి అంటూ విలన్లకు విజయ్ చూపించిన ఇన్నోసెంట్ యాటిట్యూడ్ ఆకట్టుకుంది. చివరకు వైఫ్ దగ్గర స్ట్రక్ అయిపోయినట్టుగా సాగే గ్లింప్స్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. గీతా గోవిందం తర్వాత విజయ్-పరశురామ్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ చిత్రంపై ఓ వర్గంలో భారీ అంచనాలు ఉన్నాయి. కానీ పరశురామ్ లాస్ట్ సినిమా సర్కారు వారి పాట సూపర్ హిట్ కాకపోవడంతో కొందరు సినిమాపై హోప్స్ తగ్గించుకున్నారు. దీంతో మూవీ యూనిట్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మ్యూజికల్ ప్రమోషన్లు స్టార్ చేసింది. నంద నందనా సాంగ్ ప్రోమోను తాజాగా మేకర్స్ రిలీజ్ చేయగా.. సినీ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ మరోసారి హృదయాన్ని హత్తుకునే ట్యూన్ ఇచ్చారని ఈ ప్రోమోను చూస్తే అర్థమవుతోంది. ఈ పూర్తి సాంగ్ రేపు రిలీజ్ కానుండగా... సినిమాపై మంచి బజ్ క్రియేట్ కానున్నట్లు తెలుస్తోంది. హీరో హీరోయిన్లు విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రోమోలో కనిపించగా.. ఈ పాటను సిద్ శ్రీరామ్ పాడారని టీమ్ వెల్లడించింది. అనంత్ శ్రీరామ్ లిరిక్స్ రాసినట్లు తెలిపింది. ఇక విజయ్ గీతా గోవిందం (2018) సినిమాలో ఇంకేం.. ఇంకేం కావాలే పాట ఏ స్థాయిలో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గోపీ సుందర్ స్వరపరిచిన ఆ పాటను కూడా సిద్ శ్రీరామ్ ఆలపించారు. అనంత్ శ్రీరామే లిరిక్స్ అందించారు. అయితే ఫ్యామిలీ స్టార్ లోని నంద నందనా పాటకు అదే కాంబో రిపీట్ అవుతోంది. గోపీ సుందర్ బాణీలు కట్టిన ఈ నంద నందనా సాంగ్ మరి ఏ రేంజ్? లో ఆకట్టుకుంటుందో చూడాలి. మొత్తానికి ఈ సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ చేసే భారం.. డైరెక్టర్ పరశురామ్ కన్నా మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ పైనే పడిందన్న మాట.





# ఆ విషయంలో చాలా జెలసీ!..

రామ్ చరణ్ క్లీంకార గురించి ఉపాసన తాజాగా కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఉపాసన మాట్లాడిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అవుతున్నాయి. మెగా కోడలు ఉపాసన ప్రస్తుతం నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అవుతున్నారు. ఆమె చెప్పిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తాత 91వ పుట్టిన రోజు సందర్భంగా స్పెషల్ బుక్‌ను కూడా లాంచ్ చేశారు. ఇక తన కుటుంబంలో ఇద్దరు పద్మ విభూషణులు ఉన్నారంటూ గర్వ పడుతూ చెబుతున్న మాటలు కూడా అందరినీ ఆకట్టుకుంటు న్నాయి. ఉపాసన తాతే కాదు.. క్లీంకార తాత కూడా పద్మ విభూషణుడే అని ఉపాసన నవ్వుతూ చెప్పేస్తున్నారు. ఇక తాజాగా ఉపాసన తన భర్త, కూతురి గురించి చెప్పుకొచ్చారు. మామూలుగానే కూతుళ్లు డ్యాడ్ లిటిల్ ప్రిన్సెస్‌లా ఉంటారు.. కూతుళ్లెప్పుడూ నాన్న సైడ్ ఉంటారు.. కొడుకులెప్పుడూ అమ్మ వంతు పాడుతుంటారు. అలానే క్లీంకార సైతం తన తండ్రి అంటేనే ఎక్కువగా ఇష్టపడుతుందట.. తండ్రిని చూడటంతోనే కను రెప్పలు ఆడిస్తుందట. నవ్వేస్తుందట.. అదంతా చూసి తనకు జెలసీగా ఉంటుందని ఉపాసన చెప్పుకొచ్చారు. నవ మాసాలు మోసి, కనీ పెంచిన తల్లి కంటే నీకు తండ్రి ఎక్కువ ఇష్టమయ్యారా? అన్నట్టుగా ఉపాసన అనుకుంటోందంటూ నెటిజన్లు ఫన్నీగా కౌంటర్లు వేస్తున్నారు. ఇక క్లీంకార బాధ్యతల్ని ఇద్దరం సరి సమానంగా పంచుకుంటామని ఉపాసన తెలిపారు. తాను బిజీగా ఉన్నప్పుడు రామ్ చరణ్ చూసుకుంటాడట.. రామ్ చరణ్ బిజీగా ఉన్న టైంలో క్లీంకారను తాను చూసుకుంటానని, ఇలా పనుల్ని ఇద్దరం షేర్ చేసుకుంటామని ఉపాసన చెప్పుకొచ్చారు.రామ్ చరణ్ కెమిస్ట్రీ తనతోనే బాగుంటుందని, హీరోయిన్లు ఎవరూ తన పక్కన నటించినా అది అంతగా సూట్ అవ్వదని, తాను అంతగా పట్టించుకోనని, ఎందుకంటే తమ జోడినే బాగుంటుందన్నట్టుగా ఉపాసన కాస్త జెలసీగా చెప్పిన వీడియో కూడా ఒకటి వైరల్ అవుతోంది. ఇక కాజల్ గురించి ఉపాసన చెప్పిన మాటలు కూడా ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. దీంతో రామ్ చరణ్ కాజల్ రిలేషన్ మీద గతంలో వచ్చిన రూమర్లు మరోసారి నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి.



# పాత సినిమాకు కొత్త రిలీజ్

పాత సినిమాకు కొత్త రిలీజ్ వివరాల్లోకి వెళ్తే.... జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన రాచ్చసి సినిమా 2019 లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మధ్య కాలంలో చాలా మంది స్టార్ హీరోల పాత సినిమాల రీ రిలీజ్ చూశాం. అయితే ఈసారి మాత్రం ఒక పాత సినిమా రీ రిలీజ్ గా కాకుండా డైరెక్ట్ రిలీజ్ అన్నట్లుగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అది కూడా తెలుగు సినిమా కాదు.. తమిళంలో రూపొందిన సినిమా తెలుగులో డబ్ అయ్యి విడుదల అవ్వబోతుంది. పాత సినిమాకు కొత్త రిలీజ్ వివరాల్లోకి వెళ్తే.... జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన రాచ్చసి సినిమా 2019 లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అప్పుడే తెలుగులో రాక్షసి అనే పేరుతో డబ్ అయ్యింది. కానీ పెద్దగా తెలుగు ప్రేక్షకుల్లోకి తీసుకు వెళ్లలేదు. తెలుగు జనాలు కూడా పట్టించుకోలేదు. హిందీ వర్షన్ మేడం గీత రాణిని యూట్యూబ్ తో పాటు ప్రముఖ ఛానల్ లో ఉత్తరాది ప్రేక్షకులు చూశారు. ఇక తెలుగులో కూడా జీ తెలుగు లో కొన్ని సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. అలాంటి సినిమాను ఇప్పుడు రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. రాచ్చసి సినిమాను తెలుగులో త్వరలో 'అమ్మ ఒడి' టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ అధికారికంగా ప్రకటన వచ్చింది. ఒక ప్రభుత్వ పథకం పేరుతో సినిమా ను అది కూడా పాత సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధం అవ్వడం చర్చనీయాంశంగా మారింది. జ్యోతిక నటించిన చాలా సినిమాలు రిలీజ్ చేయవచ్చు.. లేదంటే ఇతర హీరోల తమిళ సినిమా లు రిలీజ్ చేయవచ్చు. అయిదేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమానే ఎందుకు ఇప్పుడు రిలీజ్ చేయాలి అనుకుంటున్నారో అర్థం కావడం లేదు అంటూ కొందరు మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు. త్వరలో జ్యోతిక 'అమ్మ ఒడి' సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసే అవకాశాలు ఉన్నాయి.



# ఆయనపైనే భారమంతా!

నెట్టింట తాజాగా ఈమె షేర్ చేసిన రెడ్ మినీ డ్రెస్ ఫోటోలు నెటిజన్స్ నోరు వెళ్లబెట్టేంత అందంగా ఉన్నాయి. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ సినిమా తో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు మొదటి సినిమాతో టాలీవుడ్ లో విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. దాంతో బాలీవుడ్ లో అవకాశాల కోసం ప్రయత్నాలు చేసింది. ఎంఎస్ ధోనీ సినిమాలో నటించే అవకాశం రావడంతో ఈ అమ్మడి కెరీర్ టర్న్ అయ్యింది. బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది. చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు లో ప్రభాస్ మూవీ కల్కితో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదే సమయంలో మరో సౌత్ మూవీ అయిన కంగువా లో కూడా ఈ అమ్మడు నటిస్తున్న విషయం తెల్సిందే. నార్త్ అండ్ సౌత్ లో బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా బిజీగా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు మరియు వీడియో లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నెట్టింట తాజాగా ఈమె షేర్ చేసిన రెడ్ మినీ డ్రెస్ ఫోటోలు నెటిజన్స్ నోరు వెళ్లబెట్టేంత అందంగా ఉన్నాయి. బాలీవుడ్ తో పాటు సౌత్ లో కూడా మంచి ఫాలోయింగ్ ను దక్కించుకున్న ఈ అమ్మడు తాజా పొట్టి డ్రెస్ ఫోటోలు మత్తెక్కిస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ అందాల ఆరబోత వెండి తెరపై కూడా చేస్తే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద గడగడలాడించడం కన్ఫర్మ్ కదా అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ఇద్దరు అందులో స్పెషల్

ఆ ఇద్దరు మాత్రం డైట్ విషయంలో ఎవ్వెర్ గ్రీన్ అనడంలో డౌట్ లేదు. ఇద్దరు డైట్ విషయంలో చాలా కఠినంగా ఉంటారు. టాలీవుడ్ సెలబ్రిటీల డైట్ ప్లాన్ అనేది ఒక్కో హీరోది ఒక్కోలా ఉంటుంది. అందులో స్పెషల్ గా కనిపించేది ఎవరంటే? కింగ్ నాగార్జున..సూపర్ స్టార్ మహేష్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంత మంది హీరోలు డైట్ ఫాలోచేసినా... ఆ ఇద్దరు మాత్రం డైట్ విషయంలో ఎవ్వెర్ గ్రీన్ అనడంలో డౌట్ లేదు. ఇద్దరు డైట్ విషయంలో చాలా కఠినంగా ఉంటారు. సినిమాలో పాత్రకి ఫిజిక్ అవసరం అనుకుంటే అవసరం మేర విదేశాల నుంచి న్యూట్రీషియన్స్..డైటీషన్స్ సీన్ లోకి తెస్తారు. ఇక రెగ్యులర్ లైఫ్ స్టైల్ విషయానికి వస్తే మహేష్ ఉప్పుకారం లేకుండా వీలైనంత వరకూ చప్పగా ఉండే ఐటమ్స్ ఎక్కువగా తీసుకుంటారు. కారం-ఉప్పు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం అన్నది చాలా రేర్. అదీ విదేశాలకు వెళ్లినప్పుడు మాత్రమే బయట తీసుకుంటారు. హైదరాబాద్ లో ఉంటే ఇంటి ఫుడ్ తప్ప ఇంకే తీసుకోరు. హైదరాబాద్ బిరియానీ ఏడాదికి ఒకసారి మాత్రమే తింటారుట. షూటింగ్ ఉన్నా లేకపో యినా మహేష్ డైట్ ఇలాగే ఉంటుంది.షూటింగ్ లేదని నాలుకకు రుచి అలవాటు చేస్తే ప్రమాదకరంగా భావించి ఉప్పుకారం జోలికి వెళ్లరు. ఉదయం క్రమం తప్పకుండా జిమ్ చేయడం... ఆ తర్వాత మితంగా ఆహారం తీసుకోవడం...మధ్యాహ్నం తక్కువగా రైస్..రోటీ..కర్డ్ తీసుకుంటారు. ఇక రాత్రివేళ వీలైనంత వరకూ ఎక్కువగా పండ్ల మీదనే ఉంటారుట. శరీరానికి అవసరమైన వాటర్ క్రమం తప్పకుండా తీసుకుంటారు. అందుకే మహేష్ అంత అందంగా ఉన్నాడు. సంక్రాంతి..దసరా వచ్చిందని ఒక్క రోజు పండుగ కోసం నాలుకకి రుచి అలవాటు చేయని హీరో అతను. ఇక నాగార్జున రెగ్యులర్ గా జిమ్ చేస్తారు. ఇష్టమైనవి అన్నీ తీసుకుంటారు. కానీ మితంగా. ఎక్కువగా వాటర్ తాగుతారు. అతని గ్లామర్ సీక్రెట్ కూడా వాటర్ అని చెప్పిన సందర్భాలెన్నో. మధ్యాహ్నం తక్కువ మోతాదులో రైస్ ..కర్డ్ తీసుకుంటారు. నాన్ వెజ్ కూడా చాలా తక్కువగానే తింటారు. అలాగే రాత్రి డిన్నర్ మాత్రం 6 గంటల లోపు పూర్తవుతుంది. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోరు. టైమ్ టూ టైమ్ నిద్రపోతారు. ఈ విషయంలో నాగార్జున ని ఏ హీరో కూడా మ్యాచ్ చేయలేరు. అందుకే నాగ్ ఇప్పటికీ అంతే గ్లామర్‌తో ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

# హనుమాన్ నయా రికార్డ్.. 25 రోజుల్లోనే..

ఇప్పుడు మరో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. 25 రోజులకు గాను ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసిందీ మూవీ. సంక్రాంతికి కానుకగా రిలీజైన హనుమాన్ సినిమా భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన హనుమాన్ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించి ఇంకా థియేటర్స్ లో సందడి చేస్తోంది. సినిమా రిలీజై 25 రోజులు దాటుతున్నా థియేటర్స్ లో హనుమాన్ హవా తగ్గడం లేదు. ఇప్పటికే కలెక్షన్స్ విషయంలో అనేక రికార్డులు సృష్టించిన హనుమాన్ సినిమా.. ఇప్పుడు మరో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. 25 రోజులకు గాను ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసిందీ మూవీ. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ నేడు అధికారికంగా ప్రకటించింది. ఆల్-టైమ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్.. ఆల్ టైమ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తూనే ఉందని తెలిపింది. అన్ని సెంటర్లలో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోందని చెప్పింది. చేతిలో ఏంటది? చిన్న సినిమాగా రిలీజై రూ.300 కోట్ల కలెక్షన్స్ 25 రోజుల్లోనే వసూలు చేయడమంటే పెద్ద రికార్డే. కొంతమంది స్టార్ హీరోల పాన్ ఇండియా సినిమాలు కూడా రూ.300 కోట్లకు ఎక్కువ రోజులే



పట్టాయి. మరోవైపు సంక్రాంతి సమయంలో విడుదలైన చిత్రాల్లో ఇప్పటి వరకు అత్యధికంగా కలెక్షన్స్ రాబట్టిన చిత్రంగా హనుమాన్ రికార్డులకెక్కింది. 92 ఏళ్ల సినీ చరిత్రలో.. ఎన్నో బ్లాక్ బస్టర్స్, ఇండస్ట్రీ హిట్స్ సంక్రాంతికి వచ్చాయి. ఆ చిత్రాలు అన్నింటినీ హనుమాన్ బీట్ చేసింది.

హనుమాన్ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా నార్త్ రీజన్ తోపాటు అమెరికాలో కూడా దూసుకుపోతోంది. అమెరికాలో 5 మిలియన్ డాలర్స్ పైగా కలెక్ట్ చేసి టాప్-5 తెలుగు సినిమాగా నిలిచింది. ప్రస్తుతం చిత్ర యూనిట్ అమెరికాలో సక్సెస్ టూర్ వేస్తున్నారు. సంక్రాంతి సినిమాలు అప్పుడే ఓటీటీ బాట పడుతుంటే హనుమాన్ మాత్రం ఇంకా థియేటర్స్ లో తన హవా చూపిస్తోంది. ఈ సినిమా మార్చి లో జీ5 ఓటీటీలోకి వస్తుందని సమాచారం. ఇక ఈ చిత్రానికి సీక్వెల్‌గా జై హనుమాన్ రానుంది. కొన్ని రోజుల క్రితమే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలోని ప్రధాన పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ హీరోను తీసుకునే ఆలోచనలో ఉన్నారట ప్రశాంత్ వర్మ. పార్ట్ 1లో నటించిన తేజ కూడా పార్ట్ 2లో కనిపిస్తారని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజయ్యే అవకాశం ఉంది.

# హాలీవుడ్ ఎంట్రీ పై తెలుగు అమ్మాయి కామెంట్ !

తాజాగా శోభిత హాలీ వుడ్ లోనూ ఎంట్రీ షురూ చేసిన సంగతి తెలిసిందే. ఏకంగా ఆస్కార్ విజేత చిత్రంలోనూ నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది. తెలుగు అమ్మాయి శోభిత దూళిపాళ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఎంట్రీనే బాలీవుడ్ లో జరిగింది. 'రామన్ రాఘవ 2.0'..'చెఫ్' లాంటి సినిమాలో హిందీ ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేసింది. సరిగ్గా అదే సమయంలో టాలీవుడ్‌లోనూ లాంచ్ అయింది. స్పై థ్రిల్లర్ 'గూఢచారి'లో అవకాశం రావడంతో ఇక్కడ ఆమె లైఫ్ ఒక్కసారిగా కొత్త టర్నింగ్ తీసుకుంది. తొలి విజయంతోనే బోలెడంత పాపులారిటీ సంపాదించింది. బ్యూటీ ప్రతిది శోభితని ప్రత్యేకంగా హైలైట్ చేసింది. అటుపై మలయాళం..తమిళ చిత్రాల్లోనూ ఎంట్రీ ఇచ్చింది. ఆ రకంగా శోభిత పాన్ ఇండియాలో ఓ వైబ్రేషన్ గా కనిపించింది. ఏ భాషని ప్రత్యేకంగా టార్గెట్ చేయకుండా అన్ని భాషలు నావే అంటూ అన్ని పరిశ్రమ ల్లోనూ తనదైన ముద్ర వేసింది. చేతిలో ఏంటది? ఓనటిగా శోభిత జర్నీ పాన్ ఇండియాలో చాలా వేగంగా పూర్తి చేసిందని చెప్పొచ్చు. తాజాగా శోభిత హాలీ వుడ్ లోనూ ఎంట్రీ షురూ చేసిన సంగతి తెలిసిందే. ఏకంగా ఆస్కార్ విజేత చిత్రంలోనూ నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది. జోర్డాన్ పీలే నేతృత్వంలోని యూనివర్సల్ పిక్చర్స్ ప్రొడక్షన్ పై తెరకెక్కుతోన్న 'మంకీ మ్యాన్లో' తో అరంగేట్రం చేస్తోంది. ఈ యాక్షన్ సస్పెన్స్ థ్రిల్లర్ దేవ్ పటేల్ తెరకెక్కిస్తున్నాడు. ఇంకా పేరున్న హాలీవుడ్ నటులు నటిస్తున్నారు. వాళ్లతో కలిసి తెలుగు అమ్మాయి శోభిత కూడా తెరను పంచుకోవడం విశేషం.

# డప్పు కొట్టలేదు భజన చేయలేదు..!

ఇక ఈ చిత్రంలో వైఎస్సార్ గారి మరణానికి సంబంధించిన కారణాలు చూపించలేదు. ఇందులో కేవలం ఓ తండ్రికి కొడుకు ఇచ్చిన మాట అనే పాయింట్ చుట్టూనే తిరుగుతుంది. మహి వి రాఘవ డైరెక్షన్ లో 2019లో వచ్చిన యాత్ర సినిమా మంచి సక్సెస్ అందుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా యాత్ర. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం యాత్ర 2. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ హీరో జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా యాత్ర 2 చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్న ఈ సినిమా గురించి మరిన్ని పంచుకున్నారు. ఈ



సందర్భంగా యాత్ర 2 చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించారు. సినిమా దర్శకుడు మహి వీ రాఘవ్ మాట్లాడుతూ.. తెలిసిన కథే అయినా.. సినిమాను ఎలా తీశామన్నది ఎవ్వరికీ తెలియదు. ప్రారంభం, ముగింపు అందరికీ తెలిసి ఉండొచ్చు. కానీ సినిమాను ఎలా తీశాం, ఏ ఎమోషన్‌తో నడిపించామన్నది తెలియదు. ఈ టీజర్, ట్రైలర్‌లో చూసిన సీన్లు ప్రజలకి తెలిసి ఉండకపోవచ్చు. ఓ చెవిటి అమ్మాయితో ఉన్న సీన్, ఓ అంధుడితో సీన్ ఇవన్నీ బయటి ప్రజలకు తెలియవు. ఇలాంటి ఎన్నో ఎమోషనల్ సీన్స్, ఎన్నో తెలియని అంశాలతో యాత్ర 2ని తీశాను. ట్రైలర్‌లో చూపించిన ఆ ఎమోషనల్ సీన్లు నిజంగానే జరిగాయా? లేదా? అన్నది పక్కన పెడితే.. ఆ సీన్‌తో ఎమోషన్‌ను జనాలకు కనెక్ట్ చేశామా? అన్నదే సినిమా ఉద్దేశం. వైఎస్సార్ పేదల కోసం, వికలాంగుల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని చెప్పే ఉద్దేశంలో ఆ సీన్ అనుకోవచ్చు. వైఎస్ జగన్ గారు పాదయాత్ర చేసినప్పుడు ఎంతో మంది ఆయన వెనకాల



> జీవా మాట్లాడుతూ.. వైఎస్ జగన్ గారి పాత్రలో నటించడం కష్టంగా అనిపించింది. యూట్యూబ్, మీడియా నుంచి వీడియోలు రెగ్యులర్‌గా చూస్తూ ఉన్నాను. జగన్ గారు ఎలా మాట్లాడతారు.. ఎలా నడుస్తారు.. ఇలా ప్రతీ ఒక్క విషయం మీదో ఎంతో శ్రద్ధ తీసు కున్నాను.

నిలిచారు అనేది చెప్పడం కోసం ఆ అంధుడి పాత్రని చూపించాం. నాకంత ఓపిక లేదన్న డైరెక్టర్ ఇక ఈ చిత్రంలో వైఎస్సార్ గారి మరణానికి సంబంధించిన కారణాలు చూపించలేదు. ఇందులో కేవలం ఓ తండ్రికి కొడుకు ఇచ్చిన మాట అనే పాయింట్ చుట్టూనే తిరుగుతుంది. ఢిల్లీని ఎదురించడం, సీఎం అయిపోవడం అనేది నా కథ కాదు. ఇందులో నేను ఎవ్వరినీ కించపరిచేలా పాత్రలు సృష్టించలేదు. నిజానిజాలు జనాలకు తెలుసు. ఒక పాత్రని హీరో చేయడం కోసం ఇంకో పాత్రను తక్కువ చేసి చూపించలేదు. ఎన్ని సినిమాలు రిలీజ్ అయినా, రీ రిలీజ్ చేసినా పర్వాలేదు.. అన్నీ బాగా ఆడాలి.. ఆ డబ్బులన్నీ మన ఇండస్ట్రీకే వస్తాయి. అన్ని సినిమాలకు కలెక్షన్స్ వస్తే.. థియేటర్లు బాగుంటాయి కదా. ప్రతీ రాజకీయ నాయకుడి మీద కేసులుంటాయి. ఇందులో ఎవరికీ డప్పు కొట్టలేదు. నమ్మేలా ఉందా? భజనలా అనిపించిందా? అన్నది ఆడియెన్స్‌కి అర్థం అవుతుంది. సినిమాలంటే.. నిజాలైనా చూపించాలి.. నమ్మేలా అయినా చూపించాలి. ఇందులో నిజాలెంత?, కల్పితం ఎంత అంటే.. అన్నంలో నీళ్లలా 1:2 శాతం అని చెప్పలేం. మమ్ముట్టి గారు చేసిన ఆ మూగమ్మాయి సీన్ నిజమా? అంటే నేను చెప్పలేను..కానీ ఆ పాత్ర సోల్, ఎమోషన్ మాత్రం నిజమని అన్నారు. జీవా మాట్లాడుతూ.. వైఎస్ జగన్ గారి పాత్రలో నటించడం కష్టంగా అనిపించింది. యూట్యూబ్, మీడియా నుంచి వీడియోలు రెగ్యులర్‌గా చూస్తూ ఉన్నాను. జగన్ గారు ఎలా మాట్లాడతారు.. ఎలా నడుస్తారు.. ఇలా ప్రతీ ఒక్క విషయం మీదో ఎంతో శ్రద్ధ తీసుకున్నాను. ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. డైరెక్టర్ ఎప్పుడైతే షాట్‌కి ఓకే చెప్పారో అప్పుడు నాకు రిలీఫ్ అనిపించింది. మహి గారు ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ఆయన ఈ పాత్రకు నన్ను ఓకే చేయడానికే చాలా టైం తీసుకున్నారు. ఇక షాట్ ఓకే చెప్పడంతో నాకు పెద్ద రిలీఫ్‌లా అనిపించింది.

గరుడ వార్త



# బిలియనీర్స్ జాబితాలో స్థానం.. కోర్టులో ఊరట



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు సంపాదించారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆయనకు చెందిన ఒక కంపెనీ డీల్ ఇటీవల పూర్తయింది.దాంతో ఆయన ఆస్తుల విలువ భారీగా పెరిగింది. ఫలితంగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని తొలి 500 మంది సంపన్నుల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు. ఇటీవల జరిగిన పరిణామాల కారణంగా తాజా అంచనాల ప్రకారం ట్రంప్ సంపద విలువ 4 బిలియన్ డాలర్లు (రూ.33 వేల కోట్లు) పెరిగి 6.5 బిలియన్ డాలర్లకు(సుమారు రూ.54 వేల కోట్లు) చేరింది. గతంలో ఎప్పుడూ ఆయన ఆస్తుల విలువ ఈ స్థాయికి చేరలేదని మీడియా కథనాల ద్వారా తెలిసింది. ట్రంప్‌నకు చెందిన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' సంస్థ డిజిటల్ వరల్డ్ అక్విజేషన్ కార్ప్ (డీడబ్ల్యూఏసీ)తో విలీనం ప్రక్రియ పూర్తయింది. ఇది దాదాపు 29 నెలలుగా సాగుతూ వస్తోంది. మార్కెట్లో డీడబ్ల్యూఏసీ షేర్లు ఒకేసారి 35శాతానికి పైగా ర్యాలీ అయ్యాయి. దాంతో ట్రంప్ సంపద కూడా భారీగా పెరిగి 6.5 బిలియన్ డాలర్లకు చేరినట్లు సీఎన్‌బీసీ పేర్కొంది. విలీనం తర్వాత ఏర్పడ్డ కొత్త కంపెనీ నేటి నుంచి నాస్‌డాక్‌లో డీజేటీ పేరిట ట్రేడింగ్ కానుంది. ఆస్తులు పెరగడంతోపాటు ట్రంప్‌నకు భారీ జరిమానా విధింపు విషయంలో పై కోర్టులో ఊరట లభించింది. తన సంపదకు సంబంధించి గతంలో తప్పుడు లెక్కలు చెప్పినట్లు అభియోగాలు వచ్చాయి. దాంతో విచారణ జరిపిన అమెరికా కోర్టు ఆయనకు రూ.3,788 కోట్ల (45.4 కోట్ల డాలర్ల) జరిమానా విధించింది. ట్రంప్ తనపై వచ్చిన అభియోగాలను, దిగువ కోర్టు విధించిన జరిమానాను సవాలు చేస్తూ పై కోర్టును ఆశ్రయించారు. ఇటీవల దిగువ కోర్టు ఉత్తర్వు అమలు కాకుండా నిలిపివేయటానికి అప్పీల్స్ న్యాయస్థానం ఓ షరతు విధించింది. పది రోజుల్లో రూ.1,460 కోట్ల(17.5కోట్ల డాలర్ల)ను చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని జమ చేస్తే రూ.3,788 కోట్లను వసూలు చేయకుండా నిలిపేసేలా ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పింది. దాంతో ట్రంప్‌నకు భారీ ఊరట లభించినట్లైంది.

# అదానీ చేతికి మరో నౌకాశ్రయం

న్యూఢిల్లీ: నౌకాశ్రయాల్లో గౌతం అదానీ ఏకచత్రాదిపత్యం మరింత పెరిగిపోయింది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ తాజాగా ఒడిస్సాలోని షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పి) గ్రూప్‌నకు చెందిన గోపాల్‌పూర్ నౌకాశ్రయాన్ని స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే దేశంలో పశ్చిమ, తూర్పులోని దాదాపు 12 పోర్టులు, టెర్మినల్స్‌ను సొంతం చేసుకున్న అదానీ పోర్టుపోలియోలో మరొక్కటి చేరినట్లయ్యింది. మోడీ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ సహజ వనరులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాల స్వాధీనాలను భారీగా పెంచుకున్న విషయం తెలిసిందే. గోపాల్‌పూర్ పోర్టును రూ.3,350 కోట్లకు అదానీకి విక్రయించినట్లు ఎస్‌పి గ్రూప్ మంగళవారం ప్రకటించింది. కాగా.. ఇందులోని ఎస్‌పి గ్రూపునకు చెందిన 56 శాతం వాటాను, 39 శాతం ఓరిస్సా స్టెవెడొరెస్ నుంచి అదానీ పోర్ట్స్ స్వాధీనం చేసుకుంది. ఒడిస్సాలో నిర్మాణ దశలో ఉన్న ఈ నౌకాశ్రయాన్ని ఎస్‌పి గ్రూప్ 2017లో కొనుగోలు చేసింది. గోపాల్‌పూర్ పోర్టు వార్షిక సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. గ్రీన్‌ఫీల్డ్ ఎల్‌ఎన్‌జి రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ ఏర్పాటుకు ఇటీవలే పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జితో ఇటీవలే ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పోర్టులోని 95 శాతం వాటాను స్వాధీనం చేసుకోవడం ద్వారా దీర్ఘకాలంలో భారీ రాబడి ఉంటుందని అదానీ పోర్ట్స్ అంచనా వేస్తోంది. రుణాలను తగ్గించుకొని కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి తమకు ఈ నిధులు సహకరించనున్నాయని ఎస్‌పి గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు. తద్వారా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా తమ కీలక వ్యాపారాలపై దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. 2021లో నౌకాశ్రయాల రంగంలోకి ప్రవేశించిన అదానీ గ్రూపు అనాతి కాలంలోనే దేశంలోని అత్యంత కీలకమైన ముంద్రాపోర్టు, కృష్ణపట్నం పోర్టు, కరైకల్ పోర్టు, హజిరా పోర్టు, ధామ్రా పోర్టు



తదితర పోర్టులను స్వాధీనం చేసుకుంది. దేశంలోని మొత్తం నౌకాశ్రయ వ్యాపారంలో అదానీ 13 పోర్టులతో 24 శాతం వాటాను హస్తగతం చేసుకున్నారు.

# లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు.....




**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఆసియా మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి.ఉదయం 9:23 గంటల సమయంలో సెన్సెక్స్ 180 పాయింట్లు లాభపడి 72,650 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 61 పాయింట్లు పెరిగి 22,066 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.31 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, మారుతీ, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. నెస్లే ఇండియా, ఎం అండ్ ఎం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.51 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' మంగళవారం నికరంగా రూ.10.13 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.5,024.36 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు.

# అంతర్జాతీయ సంకేతాలే కీలకం..!



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారం మిశ్రమంగా కదలాడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వస్తే మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. ఈ ఏడాది మూడుసార్లు వడ్డీరేట్లు తగ్గించనున్నట్లు అమెరిక్ ఫెడ్ రిజర్వ్ చేసిన ప్రకటన సూచీలకు దన్నుగా మారింది. అంతకుముందుతో పోల్చితే మార్కెట్ బ్రెడ్త్ క్రమంగా మెరుగుపడుతోంది. ఫియర్ ఇండెక్స్ సైతం తగ్గుతోంది. నిఫ్టీ మార్చి ఫ్యూచర్స్ మద్దతు 22,050 వద్ద, నిరోధం 22,300 వద్ద ఉన్నాయి. సోమవారం హెూలీ సందర్భంగా స్టాక్ మార్కెట్లు పనిచేయలేదు. కాగా శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా మార్కెట్లకు సెలవు. మొత్తంగా ఈ వారం మార్కెట్ మూడు రోజులు మాత్రమే పనిచేయనుంది.

**స్టాక్ రికమండేషన్స్**

హిందాల్కో: కొన్నాళ్ల క్రితం గ్యాప్‌డౌన్ అయిన ఈ కౌంటర్ ప్రస్తుతం నిలదొక్కుకుంటోంది. రూ.520 స్థాయిలో మంచి బేస్ ఏర్పడింది. నిఫ్టీతో పోలిస్తే మెరుగైన పనితీరును కనబరుస్తోంది. గత శుక్రవారంఈ షేరు రూ.547 వద్ద క్లోజైంది. ట్రేడర్లు ఈ కౌంటర్‌లోకి రూ.540 పై స్థాయి లో ప్రవేశించి రూ.600/625 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.520 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి. సన్ ఫార్మా: ఈ కంపెనీ సుదీర్ఘకాలంగా అప్‌ట్రెండ్‌లో కొనసాగుతూ వస్తోంది. ఫిబ్రవరి నుంచి రూ.1,530 స్థాయి లో అక్యుములేషన్ జరుగుతోంది. ఈ కౌంటర్‌లో ఆటుపోట్లు సైతం తక్కువగా ఉన్నాయి. గత శుక్రవారం రూ.1,608 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.1,600 స్థాయి లో ప్రవేశించి రూ.1,750/1,810 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,545 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# గ్లోబల్ కదలికలే దిక్సూచి.. దేశీయ స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేయనున్న అంతర్జాతీయ పరిణామాలు



న్యూఢిల్లీ, మార్చి 26: దేశీయ స్టాక్ మార్కెట్లను ఈ వారం అంతర్జాతీయ పరిణామాలు ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) కదలికలూ కీలకమేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక గురువారం మార్చి నెలకుగాను ఎఫ్అండ్‌వో డెరివేటివ్‌ల గడువు ముగుస్తుండటంతో ఇన్వెస్టర్లు షేర్ల క్రయవిక్రయాలపై గట్టిగానే దృష్టి పెడుతారని, దీంతో ఒడుదొడుకులు తప్పవన్న రీతిలో బదులిస్తున్నారు. కాగా, సోమవారం హెూలీ కారణంగా మూతబడ్డ స్టాక్ మార్కెట్లు.. శుక్రవారం గుడ్‌ఫ్రైడే వల్ల సెలవు తీసుకోనున్నాయి. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజులే ట్రేడింగ్ జరుగనున్నది. మరోవైపు ఈ వారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) కూడా ముగుస్తుండటంతో సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాటకు గురవుతాయన్న అభిప్రాయాన్నే స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం అధిపతి సంతోష్ మీనా వ్యక్తం చేశారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లను శాసించగలదన్న అంచనాలున్నాయి. ఇప్పటికే రూపీ విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 48 పైసలు పతనమై 83.61 వద్దకు దిగజారింది. ఇదిలావుంటే అమెరికా, ఆసియా, ఐరోపా మార్కెట్ల తీరుతెన్నులనూ దేశీయ మదుపరులు దగ్గరగా గమనిస్తూ నిర్ణయాలు తీసుకుంటారని మెజారిటీ విశ్లేషకులు చెప్తున్నారు. గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 188.51 పాయింట్లు లేదా 0.25 శాతం పెరిగి 72,831.94 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 73.4 పాయింట్లు లేదా 0.33 శాతం అందుకుని 22,096.75 వద్ద నిలిచింది. ఈ నెలలో ఇప్పటిదాకా దేశీయ ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చిన విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరుల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు రూ.38,000 కోట్లపైనేనని తేలింది. ఈ ఏడాది జనవరిలో భారీ ఎత్తున రూ.25,743 కోట్ల పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు వెనక్కి తీసుకున్నారు. అయితే ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల పెట్టుబడులను తెచ్చారు. ఈ క్రమంలో ఈ మార్చిలో 38,097 కోట్ల పెట్టుబడులను పట్టుకొచ్చారు. దీంతో ఈ ఏడాదిలో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.13,893 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు రుణ మార్కెట్లలోకి వచ్చిన పెట్టుబడులు రూ.55,480 కోట్లుగా ఉన్నాయి. ఈ నెలలో వచ్చినవే రూ.13,223 కోట్లు. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ షేర్లు గత వారం భారీ నష్టాలనే చవిచూశాయి. సెనెక్స్ టాప్-10 సంస్థల్లో అత్యధికంగా మార్కెట్ విలువను కోల్పోయింది ఈ రెండు కంపెనీలే. మొత్తం ఈ 10 సంస్థల్లో ఐదింటి మార్కెట్ విలువ గత వారం రూ.1,97,958.56 కోట్లు హరించుకుపోయింది. ఇందులో టీసీఎస్‌దే గరిష్ఠంగా రూ.1,10,134.58 కోట్లుగా ఉన్నది. ఇక ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రూ.52,291.05 కోట్లు ఆవిరైపోయింది. ఇక టాప్-10 కంపెనీల్లో రిలయన్స్, ఎస్బీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువలు పెరిగాయి. రూ.90,735.11 కోట్లు ఎగిసింది. టీసీఎస్, ఇన్ఫోసిస్‌తోపాటు హిందుస్థాన్ యునీలివర్, ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంస్థల మార్కెట్ విలువ తగ్గింది. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజులే ట్రేడింగ్ జరుగనున్నది. మరోవైపు ఈ వారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) కూడా ముగుస్తుండటంతో సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాటకు గురవుతాయన్న అభిప్రాయాన్నే స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం అధిపతి సంతోష్ మీనా వ్యక్తం చేశారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లను శాసించగలదన్న అంచనాలున్నాయి. ఇప్పటికే రూపీ విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే.

# 'ఎక్స్' ప్రీమియంలో కొత్త ఫీచర్..!



**కాలిఫోర్నియా :** బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు మరో కొత్త ఫీచర్ రానుంది. కృత్రిమ మేధ సంస్థ 'ఎక్స్ఏఐ' అభివృద్ధి చేసిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్‌ను వచ్చేవారం నుంచి ప్రీమియం చందాదారులందరికీ అందించనున్నట్లు మస్క్ మంగళవారం వెల్లడించారు. ఇప్పటి వరకు ఇది కేవలం ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. 'ఎక్స్'ను వాడుతున్న వారి సంఖ్య తగ్గిపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో మస్క్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ఈ సామాజిక మాధ్యమానికి వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం సైతం పడిపోతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సబ్‌స్క్రైబర్ల ద్వారా వచ్చే ఆదాయంతో నష్టాన్ని పూడ్చుకునేందుకు మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఏప్రిల్ 26న 88 లోక్‌సభ స్థానాలలో పోలింగ్



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన రెండవ దశ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఏప్రిల్ 26న ఓటింగ్ జరగనున్న రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాలు ఉన్నాయి. కర్నాటకలోని 28 స్థానాలలో 14 సీట్లకు రెండవ దశలో పోలింగ్ జరగనున్నది. ఇవి కాక అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కశ్మీరులోని 74 నియోజవకర్గాలకు రెండవ దశలో పోలింగ్ జరగనున్నది. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఔటర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్నది. మణిపూర్‌లో అశాంతి నెలకొన్న దృష్ట్యా ఔటర్ మణిపూర్ నియోజవకర్గాలలో రెండు దశలలో పోలింగ్ నిర్వహించాలని ఇసి నిర్ణయించిది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 12 రాష్ట్రాలు, యుటిలలోని 88 నియోజవకర్గాలలో అమలులోకి వస్తుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. ఏప్రిల్ 5న 11 రాష్ట్రాలు, యుటిలలో నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. జమ్మూ కశ్మీరులో ఏప్రిల్ 6న జరుగుతుంది. రెండవ దశలో పోలింగ్ జరగనున్న అన్ని నియోజకవర్గాలలో ఏప్రిల్ 8న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. జూన్ 4న దేశవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పోలైన ఓట్లకు కౌంటింగ్ జరుగుతుంది. అదే రోజున ఫలితాలు వెలువడనున్నాయి. కాగా..ఏడు దశల లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను మార్చి 16న ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశలలో 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి.

# రాప్తాడులో ఇసుక దొరకదు... కానీ బెంగళూరులో దొరుకుతుంది: చంద్రబాబు



హైదరాబాద్: వైసిపి ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసిందని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. రాప్తాడు ప్రజాగళం ప్రచార యాత్రలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడారు. ఆఖరికి ఇసుకపైనా కూడా దోపిడీ చేశారని, భవన నిర్మాణ కార్మికులను నాశనం చేశారని, ఇసుక దొరక్క భవన నిర్మాణ రంగం కుదేలైందనన్నారు. రాప్తాడులో ఇసుక దొరకదు కానీ.. ఇక్కడి ఇసుక బెంగళూరులో దొరుకుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని, రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టామని వివరించారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లలో రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చుపెట్టలేదని విమర్శలు గుప్పించారు. రాయలసీమకు జగన్ రాజకీయ హింస తీసుకరావడంతో రాయల సీమ ద్రోహిగా ముద్రపడ్డారని మండిపడ్డారు. అక్రమ కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని, జగన్‌ను ఇంటికి పంపడమే అందరి లక్ష్యం కావాలని, విధ్వంసంతో రాష్ట్రాన్ని జగన్ లూటీ చేశారని దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీలను అమాంతం పెంచేశారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, అన్నింటి ధరలను పెంచుకుంటూ పోయారని, అసమర్థుడు, అవినీతిపరుడిని ఇంటికి పంపాలని, మద్యం ధరలు కూడా విపరీతంగా పెంచేశారని, నాసిరకం మద్యంతో అనారోగ్యం పాలయ్యే పరిస్థితి ఎక్కువగా ఉందని చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. నాసిరకం మద్యం తాగి కొంతమంది చనిపోయారని, నిరుద్యోగులను నిలువునా ముంచేశారని, ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'కాళేశ్వరం' కేసు సిబిఐకి అప్పగించాలని కెఏ పాల్ పిటిషన్

హైదరాబాద్: కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగించాలని కెఏ పాల్ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. కాళేశ్వరంపై నమోదైన ఇతర పిటిషన్లతో కలిపి విచారిస్తామని ధర్మాసనం వెల్లడించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఇప్పటికే జ్యుడీషియల్ కమిటీ వేసినట్లు ప్రభుత్వం హైకోర్టుకు వెల్లడించింది. కాళేశ్వరంపై ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నామంది. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని వెల్లడించింది.



అయితే దర్యాప్తునకు వనరులు, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. మరోవైపు తను హైకోర్టులో వేసిన పిటిషన్‌పై కెఏ పాల్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, సిబిఐతో విచారణ జరిపించాలని కోరినట్లుగా వెల్లడించారు. తన పిటిషన్‌ను హైకోర్టు పరిగణనలోకి తీసుకుందని, ఏప్రిల్ రెండో తేదీకి కేసును వాయిదా వేసినట్లుగా కేఏ పాల్ వెల్లడించారు.

**సిఎం రేవంత్ మాట తప్పారు : కెఏ పాల్**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు గురించి సిబిఐతో విచారణ జరిపిస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయని కెఏ పాల్ వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తానని వెల్లడించారు. రైతులు, ఉద్యోగులు, యువత ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని కోరారు. రాష్ట్రంలో 17 స్థానాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తున్నట్లుగా వెల్లడించారు. సిఎం రేవంత్ మాట తప్పారని కెఏ పాల్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.కోట్ల అవినీతి జరిగిందని ఆయన విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే పార్టీలన్నీ ఒక్కటే అని, తానైతేనే న్యాయం జరుగుతుందని బాబుమోహన్ తనతో అన్నారని కెఏ పాల్ వెల్లడించారు.

# కాంగ్రెస్ నేతల జేబుల్లోకి రైతుల సొమ్ము : బీఆర్ఎస్

హైదరాబాద్: తెలంగాణ రైతుల సొమ్ము కాంగ్రెస్ నేతల జేబుల్లోకి వెళ్తున్నదని బీఆర్ఎస్ పార్టీ అనుమానం వ్యక్తం చేసింది. కరువు పరిస్థితులతో రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పదే పదే ఢిల్లీకి వెళ్లడం దీనికి ఊతమిస్తుందని అభిప్రాయపడింది. ఈ మేరకు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా వివరించింది.

**ట్విట్టర్‌లో ఏమున్నది అంటే..**



వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు ప్రతి సీజన్‌లో పెట్టుబడిసాయం అందించేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చింది. ప్రతి ఏడాది నవంబర్- డిసెంబర్ మధ్యలో దాదాపు 7 వేల కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేసేది. గత ఏడాది కూడా ఇలాగే రైతుబంధు డబ్బులు పంచేందుకు అంతా సెట్ చేసుకుంది. కానీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా రైతుబంధు డబ్బులు పంపిణీ చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు నిధులను అందజేస్తామని కాంగ్రెస్ రైతులకు హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా కూడా దాని గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు రైతుబంధు డబ్బులను జమ చేయలేదు. డిసెంబర్ చివరి నాటికి రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తామని డిసెంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. కానీ డబ్బులు జమ చేయలేదు. మళ్లీ ఫిబ్రవరిలో కూడా ఇలాంటి హామీనే ఇచ్చారు. మొదట మార్చి 15వ తేదీన రైతుబంధు డబ్బులు జమచేస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆ డెడ్‌లైన్‌లో మార్చి 31వ తేదీకి మార్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.18,118 కోట్ల అప్పులను తీసుకొచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్, హడ్కోలను తాకట్టు పెట్టింది. ఇది కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమీకరించిన రూ.8వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కూడా ఇతర రాష్ట్రాలకు అమ్మేసింది. పెద్ద ఎత్తున లోన్లు తీసుకోకుండానే గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులను జమ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం పూర్తిగా అందించలేదు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలు నిలిచిపోయాయని.. తాము ప్రచారానికి డబ్బులు ఖర్చు పెట్టలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ గతంలో చెప్పారు.

# మార్చి దాటక ముందే మంటలు

హైదరాబాద్ :మార్చి దాటకముందే ఎండలు మంటలు గక్కుతున్నాయి. గురువారం నాడు ఒక పక్క పెరిగిన ఉష్ణోగ్రతలు.. మరో పక్క వడగాల్పులతో తెలంగాణ విలవిలలాడిపోయింది. ఈ పరిస్థితి ఒ క్క తెలంగాణకే పరిమితం కాలేదు. పొరుగున ఉన్న ఆం ధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాలు కూడా సెగలు చిమ్మాయి. అసాధారణ రీతిలో పెరిగిపోయిన ఉష్ణోగ్రతలలతో తెలుగు రాష్ట్రాలు ఉడుకెత్తిపోయాయి. ఉక్కపోతతో జనం విలవిలలాడిపోయారు. తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్ , ఖమ్మం, నిజామాబాద్ , అదిలాబాద్ తదతర పట్టణాల్లో మధ్యాహ్నం ఎండల తీవ్రతతో ప్రధాన రోడ్లు నిర్మాఋష్యంగా కనిపించాయి. రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలలో భారీ మార్పులు చోటు చేసుకుంటూ వస్తున్నాయి. శుక్రవారం నుంచి 5రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఉదయం 10 గంటల నుంచే ఎంత తీవ్రత అధికంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో ఎండల మండుతున్నాయి. రోజువారీ ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 5 డిగ్రీల వరకు పెరిగాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు తారెత్తిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో గురువారం అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఇక్కడే నమోదు కావడం గమనార్హం. కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్‌లో 42.5 ,ఆదిలాబాద్ జిల్లా అర్లీ టి లో 42.3 గా నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దక్షిణాది నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న గాలుల ప్రభావంతో హైదరాబాద్‌లో ఉక్కపోత పెరుగుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

శుక్రవార ం నుంచి ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ సారి ఎండలు భగ్గుమంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయాల్లో బయటకు రావొద్దని సూచించారు. ముఖ్యమైన పనులుంటే ఉదయం, సాయంత్రం వేళల్లో చూసుకోవాలని చెబుతున్నారు. మధ్యాహ్నం వేళలో బయటకు వస్తే మంచి నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని సూచించారు. డీహైడ్రేషన్ సమస్య తలెత్తకుండా తరుచూ మంచి నీరు తాగాలని కోరారు.




అటు ఏపీలోనూ ఎండలు మండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీలు కూడా నమోదవుతున్నాయి. రాయలసీమ ప్రాంతంలో ఎండలు దంచికొడుతున్నాయి. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న పరిస్థితి ఉంది. ఇక విజయవాడ, ఏలూరు, ఒంగోలు, రాజమండ్రి ప్రాంతాల్లో 43-నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గాలిలో తేమ క్రమంగా తగ్గుతూ వేడి గాలులు మొదలవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలనుంచే ఎండల తీవ్రత పెరిగిపోతోంది. వాతావరణంలో వేడిగాలుల తీవ్రత అధికంగా ఉండటంతో రోజువారీ కూలీలకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రానున్న 5 రోజులు రాయలసీమతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ పేర్కొంది. ఏప్రిల్ చివరి వారం, మే నెల ప్రారంభంలో రాయలసీమలో ఉష్ణోగ్రత 50 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు.

**దస్తూరాబద్‌లో 43.1డిగ్రీలు!**

రాష్ట్రంలో గురువారం నాడు నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో అత్యధికంగా 43.1డిగ్రీల ఉష్ణోగ్రలు నవోదయ్యాయి. సుజాతానగర్‌లో 42.9, ఆసిఫాబాద్‌లో 42.5, తిమ్మాపూర్‌లో 42.4, భద్రాచలంలో 42.3, భీమ్‌పూర్‌లో 42.3, వంకులంలో 42.3 నల్కార్‌పేట్‌లో 42.3, శివన్నగూడెంలో 42.3, బుగ్గబావిగూడలో 42.3 సీతారాంపట్నంలో 42.2, గరిమెళ్లపాడు, మాడుగుల పల్లి, కొత్తగూడెం, కనయ్‌పల్లి, చాపరాల కేంద్రాల్లో 42.2డిగ్రీలు నమోదయ్యాయి. మేడ్చెల్ మల్కాజిగిరి బాలనగర్, ఇబ్రహింపట్నం, కోడాద తోగర్రి, కొండాపూర్ కేంద్రాల్లో 42.1డిగ్రీల చొప్పున నమోదయ్యాయి.

# చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదు: సజ్జల

హైదరాబాద్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మడం లేదని ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సజ్జల మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, టిడిపిని ప్రజలు చెత్తబుట్టలో వేశారని, ఆయన సభలకు జనం రావడం లేదని, ప్యాంట్రీ కారుపై అసత్య ప్రచారం చేయడం ఏంటని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. అన్ని అనమతులతో తీసుకున్న ప్యాంట్రీ కారుపై తప్పుడు ప్రచారం చేయొద్దని సూచించారు. ప్రజల్లోకి వెళ్లి ఏం చెప్పాలో చంద్రబాబు తెలీడం లేదని విరుచకుపడ్డారు. ఏ పార్టీ వైపు ఉండాలో ప్రజలు అప్పుడే నిర్ణయం తీసుకున్నారని, స్పష్టమైన అజెండాతో వైఎస్ఆర్‌సిపి ఉందని ప్రజలకు తెలుసునని వివరించారు. ప్రజలకు ఏం చెప్పాలో తెలియక టిడిపి తప్పుడు ఆరోపణలు చేస్తుందని, బిజెపి అభ్యర్థులుగా టిడిపి నాయకులే ఉంటున్నారని, చంద్రబాబు వస్తే సంక్షేమ



పథకాలు నిలిచిపోతాయని, మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని ప్రజలకు తెలుసునని, గతంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు మరిచిపోలేదని సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.

# బీహార్‌లో కాంగ్రెస్‌కు 9 సీట్లు ఆఫర్‌పై లాలూ షరతులు

న్యూఢిల్లీ: బీహార్‌లో కూటమి సీట్ల లెక్క తేలడం లేదు. భాగస్వామ్య పక్షాల మధ్య ఒప్పందం కొలిక్కి రాకముందే రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జేడీ ) తన అభ్యర్థులను ప్రకటించింది. కొందరికి టికెట్లను కూడా అందజేసింది. దీంతో అక్కడ కూటమి పోటీ చేసే స్థానాలపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఇంతలో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి మరో ఆఫర్ ఇచ్చారు. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి 9 లోక్‌సభ సీట్లు ఇస్తామని లాలూ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి ఆఫర్ ఇచ్చారు. కిషన్‌గంజ్, కతియార్, ససారం, పాట్నా సహిబ్ , బేటియా, ముజఫర్ నగర్, సమస్తిపూర్, భాగల్‌పూర్, మధేపుర లేదంటే సుపోల్ సీటును ఇస్తామని ప్రకటించారు. ఈ లోక్‌సభ సీట్లు ఇవ్వాలంటే లాలూప్రసాద్ కాంగ్రెస్‌కు షరతు విధించారు. కాంగ్రెస్‌కు బీహార్‌లో 9 సీట్లు ఇస్తే, పక్కనే గల జార్ఖండ్‌లో తమ పార్టీకి రెండు సీట్లు ఇవ్వాలని లాలూ ప్రసాద్ యాదవ్ మెలిక పెట్టారు. జార్ఖండ్‌లో ఛాత్ర, పాలము లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని ఆర్జేడీ ఆసక్తి చూపిస్తోంది. కాదు కూడదని కాంగ్రెస్ బెట్టు చేస్తే బీహార్‌లో కాంగ్రెస్‌కు ఆరు నుంచి ఏడు సీట్లు మాత్రమే కేటాయిస్తామని లాలు తేల్చి చెప్పారు. అయితే బీహార్‌లో పూర్ణియా లోక్‌సభ స్థానంపై సస్పెన్స్



కొనసాగుతోంది. ఆ సీటును ఇటీవల పార్టీలో చేరిన పప్పుయాదవ్‌కు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంతలో భీమా భారతిని ఆర్జేడీ బరిలోకి దింపింది. కూటమిలో ఉంటూ తమ అభిప్రాయానికి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ గౌరవించడం లేదని కాంగ్రెస్ పార్టీ గుర్రుగా ఉంది.

# రంజాన్ ఫుడ్ కార్నివల్ 'మహఫిల్-ఇ-జైఖా'

హైదరాబాద్: ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా హైదరాబాద్ లోని గుడిమల్కపూర్ లో ఉన్న కింగ్స్ క్లాసిక్ గార్డెన్ లో 12 రోజుల పాటు 'మహఫిల్-ఇ-జైఖా' నిర్వహించబోతున్నారు. దీనిని ఫుడ్ బ్లాగర్లు ఆయెషా సుల్తానా, హస్నయిన్ ఉల్-హఖ్, మజాజ్ హుసైన్,ముజ్తబా హుసైన్ తాలూకు పరివార్ గ్రూప్ తో కలిసి ఈ గొప్ప వంటకాల వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ భోజన ఈవెంట్ కు అందరూ ఆహ్వానితులే. అందరికీ ఉచిత ప్రవేశం. రంజాన్ మాసం సందర్భంగా భోజన ప్రియులు తమకు నచ్చిన వంటకాన్ని ఇక్కడ ఆరగించవచ్చు. ఈ రంజాన్ పాకశాల ఈవెంట్ లో నోరూరించే హలీమ్, కునాఫా, బిర్యానితో పాటు అఫ్ఘనీ, రాజస్థానీ, చైనీస్, దక్షిణ భారత వంటకాలను కూడా అందించనున్నారు. భోజన ప్రియులకు ఈ ఈవెంట్ సంతృప్తినివ్వనున్నది. దీనికి తోడు 50 వంటకాలతో 'మెహఫిల్-ఇ-




షెహరి' ని కూడా నిర్వహించబోతున్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com